WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 51
పేజీలు: 08 | వెల: రూ.2:00




## ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు కేంద్రం హెచ్చరిక

ఎ రేటెడ్ కంటెంట్ లేకుండా చూడాలని ఉత్తర్వులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(సాక్ష్యం):
'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన క్రమంలో ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది.

మిగతా 2 లో..



## ఎప్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

ఫిబ్రవరి 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న 'టీజీ ఈఏపీసెట్-2024' నోటిఫికేషన్‌ను జేఎన్టీయూ-హైదరాబాద్ ఫిబ్రవరి 20న విడుదల చేసింది. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్నవారు, ఇంటర్ అర్హత ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 25 నుంచి ఏప్రిల్ 4 వరకు

మిగతా 2 లో..

# దేశంలో పెట్టుబడుల ఆకర్షణ

- టెస్లా ఏర్పాటుకు రేసులో ముందున్న పలు రాష్ట్రాలు
- తెలంగాణకు రప్పించేందు ప్రభుత్వం పలు ప్రయత్నాలు
- ఆటోమొబైల్ హబ్‌గా రాష్ట్రం మారే అవకాశం

ఇండియాలో టెస్లా ప్లాంట్ ఏర్పాటుకు

## సంస్థ ముందుకు

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అనుకుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర,

మిగతా 2 లో..

టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు.

# ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోరా?

భూయాజమాన్య హకులను నిర్ణయించడానికి మీరెవరు?

హకులను తేల్చే అధికారం మీకెకడిది?

హైడ్రాకు ఉన్న అధికారాలు ఏమిటో మీకు తెలుసా?

ఎన్నిసార్లు చెప్పినా మారరా?

ఇలాగైతే హైడ్రాను మూసేస్తాం..

హైడ్రాపై హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం



హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
పత్రాలను పరిశీలించి భూయాజమాన్య హకులను నిర్ణయించడానికి మీరెవరని హైడ్రాపై హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. హకులను తేల్చే అధికారం మీకెకడిది? హైడ్రాకు ఉన్న అధికారాలు ఏమిటో మీకు తెలుసా? రాత్రికి రాత్రి ఏదో చేసేద్దామని కలలు కంటున్నారా? రాత్రికి రాత్రే హైదరాబాద్ నగరాన్ని మార్చేస్తారా? సెలవు రోజుల్లో కూల్చివేతలు ఏమిటి? మీకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోరా? ఎన్నిసార్లు చెప్పినా మారరా? ఇలాగైతే హైడ్రాను మూసేస్తాం..'

మిగతా 2 లో..

## ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

ప్రమాణం చేయించిన వీకే సక్సేనా

- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్‌డి పక్షాన పలువురు సీఎంలు, డిప్యూటి సీఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(సాక్ష్యం):
దేశ రాజధాని ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు

మిగతా 2 లో..

## జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

- మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం
- ప్రెస్ అకాడమీ గవర్నింగ్ బాడీ సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ప్రెస్ అకాడమి నిర్ణయించింది. తెలంగాణ మీడియా అకాడమీ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్ నాంపల్లిలోనిమీడియా అకాడమీ భవనంలో ఛైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

మిగతా 2 లో..

# నేడు ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

72,045 ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం

నారాయణపేట జిల్లాలో ప్రారంభం

శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
మొదటి విడతలో మంజూరైన 72,045 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లె గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం జరుగనుంది. ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 82లక్షల దరఖాస్తులు వచ్చిన విషయం విదితమే. కాగా, మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో 4.5లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. కానీ ఇప్పటివరకు కేవలం 72,045 ఇండ్లు మంజూరు చేయడం గమనార్హం. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 72,045 ఇందిరమ్మ ఇళ్ల విడుదల కాగా.. వాటన్నింటికి శంకుస్థాపన పనులు ప్రారంభం కానున్నాయి. ఇల్లు లేని కుటుంబాల

మిగతా 2 లో..

## 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం

స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ

మిగతా 2 లో..

# బీఆర్‌ఎస్ అండతోనే ఏపీ జలదోపిడీ

- కృష్ణా జలాల్లో 200 టీఎంసీలు చాలన్న ఘనులు
- శ్రీశైలం, సాగర్‌లను ఏపీకి అప్పగించి చోద్యంచూశారు
- నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు
- బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్



హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్‌ఎస్ దేనని కమీషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్‌ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

మిగతా 3 లో..

## మొద్దు నిద్ర వీడండి

కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం):
కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి

మిగతా 3 లో..

# సంపాదకీయం

## సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం !

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుతు÷-÷-పై అజమాయిషీ, ఆడట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్ఛ్చేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్ఛ్చేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్ఛ్చేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్ఛ్చేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్ఛ్చేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.

# నేడు ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



మొదటిపేజీ తరువాయి..

అందరికీ ఇళ్లు మంజూరు చేయాలనే ప్రభుత్వం సంకల్పంలో భాగంగా లబ్దిదారులు సొంతంగా ఇల్లు నిర్మించుకునే అవకాశం ఇచ్చారు. మొతం ఇళ్లు నిర్మాణం పూర్తి అయ్యే వరకు రూ.5లక్షల పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుంది. మొదట ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్ మెంట్ నిర్మించగానే రూ. లక్ష లబ్దిదారుని ఖాతాకి జమచేస్తారు. డబ్బులు విడుదల అయ్యేలా ఏర్పాట్లను కూడా ప్రభుత్వం పూర్తి చేసింది. బేస్ మెంట్ నిర్మించిన తర్వాత రూ. లక్ష లబ్దిదారుడి అకౌంట్ కు జమచేస్తారు. స్కీంలో భాగంగా ఆ తర్వాత కిటికీలు, తలుపులు, గోడలూ నిర్మించుకోవాలి. అప్పుడు అధికారులు పరిశీలించి లబ్దిదారుడి అకౌంట్ కు రూ.1.25 లక్షలు జమచేస్తారు. అనంతరం జమ అయిన డబ్బుతో స్లాబ్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడు అధికారుల పరిశీలించాక రూ.1.75 లక్షలు అకౌంట్ కు జమచేస్తారు. ఈ డబ్బుతో ఇంటి నిర్మాణం పూర్తవుతుంది. తర్వాత చివరిగా ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.1 లక్ష లబ్దిదారుడి అకౌంట్ కు జమ చేస్తోంది. దీంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ప్రక్రియ పూర్తి అవుతుంది.

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని,




అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

# జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

మొదటిపేజీ తరువాయి..

అలాగే ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'న్యూస్‌పేపర్స్ ఆర్కైవ్స్'ను కొనసాగించాలని పాలక మండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కె. ధర్మయ్య, ఐ అండ్



పిఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ యాదగిరి కంభంపాటి, హైదరాబాద్‌లోని దూర దర్శన్ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ పి.వి. సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్స్ హెడ్ ఎస్. రమేష్ సుంకసారి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు ఈ సమావేశానికి హాజరయ్యారు. హైదరాబాద్‌లోని చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగాధిపతి బి.వి. కృష్ణాజీ రావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిందే


రంగారెడ్డి,ఫిబ్రవరి20(సాక్ష్యం): దెబ్బతింటోన్న జీవవైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.. మన పర్యావరణం, నీరు, భూ పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. రంగారెడ్డి జిల్లా కన్న శాంతి వనంలో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఏర్పాటు చేసిన నేషనల్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ - 2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేషనల్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ 20, 21, 22 తేదీలలో రంగారెడ్డిలో మూడు రోజుల పాటు జరగనుందన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ దిశగా సంరక్షణ, పరిశోధన, అధ్యయన రంగాలకు ఉపయుక్తంగా ఈ జీవవైవిధ్య సదస్సు ఉపయోగపడుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, యువ సైంటిస్టులకు జీవ వైవిధ్యం కోసం పని చేయాలని మంత్రి సురేఖ కోరారు. తెలంగాణ ఎన్నో విధాలైన సహజమై ప్రాంతాలకు నెలవు, అడవులు, పచ్చిక బయళ్ళు, తడి నేలలు, వృక్షాలు, జంతువులు మన ప్రాంతంలో ఉన్నాయన్నారు. జీవవైవిధ్యం పర్యావరణ సమతుల్యతను సంరక్షించడం మన బాధ్యత? అందుకోసం సమిష్టి కృషి జరగాలన్నారు మంత్రి కొండా సురేఖ. ప్రపంచవ్యాప్తంగా మానవ తప్పిదం వల్ల మొక్కలు, జంతువులు అంతరించిపోయే దశలో ఉన్నాయని? అయితే, వాటి సంరక్షణ కోసం మానవులుగా మనమే కృషి చేయాలన్నారు. ఒక జాతి అంతరిస్తే దానిలోని జన్యుసంపద అంతరించినట్లే? జీవ వైవిధ్యపు నిజమైన విలువంతా జన్యువుల్లో నిక్షిప్తమై ఉంటుందని మంత్రి సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఎప్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

దరఖాస్తులు సమర్పించవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. ఏప్రిల్ 29 నుంచి మే 5 వరకు టీజీఎప్‌సెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలకుబీ మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం పరీక్షలు నిర్వహించనున్నారు. జేఎన్‌టీయూ హైదరాబాద్ పరీక్షల నిర్వహణ బాధ్యతను చేపట్టింది. ఈఏపీసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి. డీన్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ (ఎంపీసీ/ బైపీసీ) లేదా తత్సమాన పరీక్షలకు హాజరవుతున్నవారు, ఇంటర్ అర్హత ఉన్న విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు. ఇంటర్‌లో కనీసం 45 శాతం మార్కులు ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు 40 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. ఇంజినీరింగ్ లేదా అగ్రికల్చర్ %డ% ఫార్మాలో ఏదో ఒకదానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రూ.900 చెల్లించాలి. ఇంజినీరింగ్ లేదా అగ్రికల్చర్ %డ% ఫార్మాలో ఏదో ఒకదానికి దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.500 చెల్లించాలి. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ %డ% ఫార్మా రెండు విభాగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రూ.1800 చెల్లించాలి. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ %డ% ఫార్మా రెండు దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.1000 చెల్లించాలి. ఏప్రిల్ 4 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. అయితే 250 ఆలస్య రుసుమతో ఏప్రిల్ 9 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఎప్‌సెట్ పరీక్షల నిర్వహణకోసం తెలంగాణతోపాటు ఏపీలోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణలో 16 పట్టణాలు/నగరాల్లో, ఏపీలో రెండు నగరాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. తెలంగాణలో నల్లగొండ, కోదాడ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, నర్సంపేటలో కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఇక ఏపీలో కర్నూలు, విజయవాడలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

## ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు కేంద్రం హెచ్చరిక

సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలని ఆ ప్రకటనలో




పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో తాజా ఉత్తర్వులను కేంద్రం జారీచేసింది.

# ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోరా?

మొదటిపేజీ తరువాయి..

అంటూ హైకోర్టు హైడ్రాను తీవ్రస్థాయిలో మందలించింది. 'జలవనరులు, రోడ్లు, ప్రభుత్వ భూముల రక్షణకు కోర్టులు ఎప్పుడూ వ్యతిరేకం కాదు. అయితే, అందుకు తీసుకునే చర్యలు చట్టబద్ధంగా ఉండాలి. మీ ఇష్టం వచ్చినట్టు చేస్తామంటే ఉపేక్షించే ప్రసక్తే లేదు. అక్రమ నిర్మాణాలైనప్పటికీ కూల్చివేత చర్యలు చట్టప్రకారం ఉండితీరాల్సిందే. ఏం చర్యలు తీసుకున్నప్పటికీ అవి చట్టానికి లోబడి లేకపోతే ఎలా?' అంటూ ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. రాత్రికి రాత్రే నగరాన్ని మార్చలేరని పేర్కొంది. సెలవు రోజుల్లో కూడా కూల్చివేతలు చేపడితే ఇక హైడ్రా అంటే భరోసా ఎలా కలుగుతుందని నిలదీసింది. హైడ్రా చర్యలు భరోసాకు బదులు భయాందోళనకు గురి చేసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. హైడ్రా ఏర్పాటు జీవో 99ను చదివారా? ఆ జీవోలోని నిబంధనల ప్రకారమే విధులు నిర్వహించాలని తెలియదా అని వ్యాఖ్యానించింది. నిబంధనల పరిధి దాటి వ్యవహరిస్తే హైడ్రాను మూసివేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. హైడ్రాను అడ్డుపెట్టుకొని కొంతమంది వ్యక్తిగత కక్షలతో ఆరోపణలు చేస్తున్నారని, వాటి ఆధారంగా కూల్చివేతలు చేయడం సబబు కాదని హితవు చెప్పింది. కేవలం పత్రాలను చూసి హకులను ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించింది. హకులు నిర్ణయించే అధికారం హైడ్రా అధికారులకు ఎకడ ఉందంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. నోటీసులు ఇచ్చి వివరణ ఇవ్వడానికి తగిన గడువు ఇచ్చి చట్టప్రకారం కూల్చివేతలు ఉండాలని చెప్పినప్పటికీ ఎందుకు చేయడం లేదని నిలదీసింది. హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ వ్యక్తిగతంగా విచారణకు హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ముత్తంగి గ్రామంలో తన స్థలానికి సంబంధించిన పత్రాలను సమర్పించినప్పటికీ వాటిని పరిశీలించకుండానే తన షెడ్‌ను కూల్చివేయడాన్ని సవాల్ చేస్తూ ఏ ప్రవీణ్ అనే వ్యక్తి దాఖలుచేసిన పిటిషన్‌పై గురువారం న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన హైడ్రాను తీవ్రస్థాయిలో మందలించారు. పిటిషనర్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. ప్రవీణ్ 2023 నవంబర్ 15న పంచాయతీ అనుమతులు తీసుకుని నిర్మాణం చేపట్టారని చెప్పారు. హైడ్రా తరపు న్యాయవాది ప్రతివాదన చేస్తూ, ముత్తంగి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన అనుమతులను రద్దు చేశారని తెలిపారు. గతంలో బెదిరించి అనుమతులు తీసుకున్నారని, తర్వాత పంచాయతీ కార్యదర్శి వాటిని రద్దు చేస్తూ తిరిగి ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. అన్ని పత్రాలను పరిశీలించాకే హైడ్రా చట్ట నిబంధనలకు లోబడి చర్యలు తీసుకున్నదని అన్నారు. సుప్రీంకోర్టు కూడా రోడ్లకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని బుల్డోజర్ కేసులో చెప్పిందని గుర్తుచేశారు. ఇదే కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చట్టపరమైన ప్రక్రియ ద్వారానే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు, తీవ్రస్థాయిలో హైడ్రాపై అసహనం వ్యక్తంచేసింది. తాము 20కి పైగా హైడ్రాకు ఎవరిచ్చారని ఆగ్రహం వ్యక్తంచేసింది.హకులను నిర్ణయించాల్సింది సివిల్ కోర్టు అనే విషయం కూడా తెలియకుండా విధులు నిర్వహిస్తున్నారా? అని ప్రశ్నించింది. ఆస్తిపై హకులను సివిల్ కోర్టులు హెచ్చరించింది. తదుపరి విచారణను మార్చి 5వ తేదీకి వాయిదా వేసింది. కూల్చివేతలకు తొందర ఎందుకు? ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ఏమిటి? ఓసారి తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రహరీ




ఇలాంటి ఉత్తర్వులు జారీచేశామని, అయినా పిటిషన్లు దాఖలవుతున్నాయని గుర్తు చేసింది. పంచాయతీ కార్యదర్శిని బెదిరించి అనుమతులు తీసుకున్నారని హైడ్రా ఎలా చెప్తుందని నిలదీసింది. 2023లో పంచాయతీ కార్యదర్శి అనుమతులు మంజూరు చేస్తే 2025లో వాటిని ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించింది. రెండేండ్లపాటు ఏం చేశారని మండిపడింది. గత విచారణ సందర్భంగా ఈ ఉత్తర్వులను ఎందుకు సమర్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. పారు స్థలాన్ని కబ్జా చేశారని గాయత్రి మెంబర్స్ అసోసియేషన్ చేసిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టామంటున్న హైడ్రా, అదే అసోసియేషన్ హైడ్రా రాకముందు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించింది. స్థలం హకులను నిర్ధారించే హకు మాత్రమే తేల్చాలని, హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా తేల్చవనే విషయాన్ని ఎలా మరిచిపోతారని మండిపడింది. అకడ లేఔట్‌కు అనుమతులను సర్పంచ్ మంజూరు చేశారని, నిజానికి పంచాయతీ కార్యదర్శి అనుమతి ఇవ్వాలనే నిబంధనను గుర్తుచేసింది. పిటిషనర్ అక్రమ నిర్మాణం చేశారని ఎలా నిర్ధరణకు వచ్చారని హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ను ప్రశ్నించింది. ఆక్రమణదారుడంటే నిర్వచనం ఏమిటో చెప్పాలని నిలదీసిది. పిటిషనర్‌కు చెందిన స్థలంలో యథాతథ స్థితిని కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలుచేయాలని ఆదేశించింది. ఇదే తీరును కొనసాగిస్తే హైడ్రా ఏర్పాటు జీవో 99ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని కూల్చివేశారు. దోపిడీ దొంగలు మాత్రమే అలా వ్యవహరిస్తారు. ఏ సమాచారం లేకుండా సెలవు రోజున కూల్చివేయడం ఏమిటి? హైకోర్టు ఫుల్‌బెంచ్ ఆర్డర్ ఇచ్చినా ఖాతరు చేయరా?' అని హైకోర్టు నిలదీసింది. దీనిపై హైడ్రా న్యాయవాది స్పందిస్తూ, ఇకపై సెలవు రోజున కూల్చివేతలు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ప్రతిసారి విచారణ సమయంలో మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటామని చెప్పడం హైడ్రాకు పరిపాటిగా మారిందని వ్యాఖ్యానించింది. హైడ్రా తప్పులకు ఓ రిజిస్టర్ నిర్వహించాల్సిన పరిస్థితి కూడా రావొచ్చునని వ్యాఖ్యానించింది.

## కూలీ పనులు పరిశీలించి... పలుగు పారా పట్టిన కలెక్టర్

### భూగర్భ జలాలు భవిష్యత్తు తరాలకు అందించాలని పిలుపు

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం ఉదయం టేకులపల్లి మండలంలోని సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి పలుగు పారా పట్టి పారం పాండు పనుల్లో పాల్గొన్నారు. స్వయంగా మట్టిని తట్టలోకి ఎత్తి దానిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకి భూగర్భ జలాలు ఉండాలంటే ప్రతి రైతు వ్యవసాయ భూములలో పారం పాండు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఉపాధి కూలీల సాధకబాధకలు తెలుసుకున్నారు. పలు గ్రామాలలో విద్యుత్ సమస్య, పోడు భూముల్లో విద్యుత్ సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రస్తుతం రైతులకు మిర్చి వాణిజ్య పంటలే కాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే మునగ సాగు, వెదురు సాగుపై అవగాహన కల్పించారు. పలు గ్రామాలలో మునగ సాగు క్షేత్రాన్ని పరిశీలించారు. మునగ సాగుపై అధిక లాభం సాధించవచ్చని సూచించారు. కలెక్టర్‌తోపాటు డీఎల్‌పీఓ రమణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, విద్యుత్ శాఖ డీఈ రంగస్వామి, ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ బుజ్జి కన్నయ్య, ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణకు బడ్జెట్ లో అన్యాయం జరగలేదు

**రూ.1.08 లక్షల కోట్లు కేటాయింపు**
**కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు**
**6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే దుష్ప్రచారం**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు**

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం): ఈసారి కేంద్ర బడ్జెట్ లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్ లోని మెర్క్యూరీ హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ లెక్కలు వివరించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధమని.. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు కాంగ్రెస్ నేతలు అని మండిపడ్డారు. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని.. విమర్శించారు. తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా అని కాంగ్రెస్‌కు బండి సంజయ్ సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు మేం సిద్ధమన్నారు. ప్రధాని హోదాకు గౌరవం ఇవ్వకుండా అవాకులు పేలడం సరికాదనన్నారు.ఏపీతో కుమ్మక్కై తెలంగాణకు అన్యాయం చేసిన మొట్టమొదటి ద్రోహి కేసీఆర్ అన్నారు. ఎస్సెల్బీసీ ప్రాజెక్టు కట్టకుండా జాప్యం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలేనని ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ చీకటి మిత్రులు.. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ రేస్ కేసులేమయ్యాయని బండి సంజయ్ ప్రశ్నించారు. ఢిల్లీకి పోయి కాంప్రమైజ్ అయిన మాట నిజం కాదా? మాపై కేసులు పెట్టొద్దు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకుందామని కేసీఆర్ ప్రతిపాదించారన్నారు. కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్యర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. భూపాలపల్లి రాజలింగమూర్తి హత్యపై విచారణ జరిపి నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు.ఒక వ్యక్తిని ప్రాణం తీయడమంటే అంతకంటే దుర్మార్గం ఇంకోటి లేదు హతుడి భార్య చేస్తున్న ఆరోపణలపై లోతైన విచారణ జరపాలని.. ఎంక్వైరీ కాకముందే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరికాదన్నారు.

## లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(సాక్ష్యం): హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది.రాష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

## హైడ్రాను మరింత పటిష్టం చేయాలి

**భూ కబ్జాదారుల ఆటకట్టిస్తున్న హైడ్రా**
**విలేకరుల సమావేశంలో శివారు ప్రాంత బాధితులు**

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం): హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాను మరింత పటిష్టం చేయాలని పలువురు భూ కబ్జాదారుల బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాదారుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలకు హైడ్రా పరిష్కారం చూపుతోందన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరం, శివారు ప్రాంతాలకు చెందిన బాధితులు నాగేశ్వరరావు, సాయికుమార్, చంద్రశేఖర్, తనూజ, శ్రీనాథ్, గాయత్రి, నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వంటి మంచి వ్యవస్థను ఏర్పాటు చేసిందని, కబ్జాదారుల బారి నుంచి తమను రక్షిస్తుందని చెప్పారు. కొంత మంది కబ్జాదారులు హైడ్రాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా హైడ్రా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని చెప్పారు. పార్కులు, చెరువులు, ప్రభుత్వ స్థలాను కబ్జా చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసిన బాధితులపై కక్షపూరిత కేసులు నమోదు చేస్తున్నారని, సీఎం స్పందించి బాధితులకు అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు తమకు హైడ్రా చేసిన మేలును, కబ్జాదారులు వేధిస్తున్న వివరాలను పలువురు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివ్యనగర్, కోహెడ, అమీన్‌పూర్, నాగిరెడ్డి చెరువు, ముత్తంగి, బడంగ్ పేట్ తదితర ప్రాంతాల్లో హైడ్రా వల్ల లబ్ధిపొందిన వారు పాల్గొన్నారు.

## కరెంట్‌షాక్‌తో ముగ్గురు మృతి

నిజామాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం): జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మక్తల్ ఎమ్మెల్యేపై సీఎం రేవంత్‌కు ఫిర్యాదు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి20(సాక్ష్యం): మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై ఆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అవినీతి చేశాడంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగా లేఖ రాశారు. ఎన్నికలకు ముందు డబ్బులు లేవని అప్పులు తీసుకున్న వాకిటి శ్రీహరి ఇప్పుడు తన ఇంటి పక్కనున్న మరో ఇల్లును కోటి 50 లక్షలు పెట్టి ఎలా కొన్నాడు? అని ప్రశ్నించారు. అలాగే లహరి కన్వేషన్ పక్కన 100 గజాల స్థలం, హైదరాబాద్‌లో 5 ప్లాట్లు, భూత్పూర్ దగ్గర 10 ఎకరాల భూమి, కుటుంబసభ్యులు తిరగడానికి 5 కార్లు ఎలా వచ్చాయి? అని నిలదీశారు. వైన్ షాపులో పని చేసే నాగరాజు అనే వ్యక్తి వాకిటి శ్రీహరి గెలిచాక కోట్ల రూపాయలకు ఎలా పడగెత్తినాడు? వాకిటి శ్రీహరి అనుచరులు కల్లు మామ్లు చేసుకునే గౌడ కులస్తులతో మామూళ్లు ఎందుకు వసూలు చేస్తున్నారు? వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తే మక్తల్ మొత్తం నాశనం అవుద్ది అంటూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలోని పలువురు పెద్దలకు మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు లేఖలు రాశారు. ప్రస్తుతం ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఈ లేఖపై రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే.

## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం): నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.

# బీఆర్ఎస్ అండతోనే ఏపీ జలదోపిడీ



**మొదటిపేజీ తరువాయి..**

ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.
నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు.
2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

# మొద్దు నిద్ర వీడండి

**మొదటిపేజీ తరువాయి..**

తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.
రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర ఏం లాభం? కేంద్ర మంత్రిగా ఉండి నీళ్ళు తెస్తారా%ొ% చంద్రబాబుకు వత్తాసు పలుకుతారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రధాని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఇంటి ముందు ధర్నా చేద్దాం. రాష్ట్రం కోసం ఉపయోగపడని పదవులు ఎందుకు? సందర్భాన్ని బట్టి స్పందించాలి. నాగార్జున సాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలు ఉపసంహరించాలి, లేదంటే శ్రీశైలంలో కూడా పెట్టాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చేత కావడం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా చూడాలి. ప్రాజెక్టులకు అనుమతులు తేవడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. 15 నెలలు అయినా ప్రాజెక్టులకు అనుమతులు తేవాల్సింది%ొ% డీపీఆర్‌లు వెనక్కు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మేడిగడ్డను పండబెట్టారు, ఆర్నెళ్లలో మరమ్మత్తులు పూర్తి చేసే



నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేనందువల్ల, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నందువల్ల నీటిని తరలించుకునేందుకు చంద్రబాబుకు సులువు అయింది. ఇష్టం వచ్చినట్లు జలదోపిడీ జరుగుతోంది, ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి పరోక్షంగా సహకరిస్తున్నారు. ఈ ఏడాది ఇవాళ్టి వరకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదు. కృష్ణా బోర్డు కేంద్రం నియంత్రణలో ఉందా%ొ% ఏపీ నియంత్రణలో ఉందా%ొ% అన్న అనుమానం కలుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు. అవసరమైతే అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉండి అవకాశం ఉన్నా చేయడం లేదు. ఏపీ యథేచ్ఛగా నీరు తీసుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరడం కాదు%ొ% ఇప్పుడు పోతున్న నీటి గురించి మాట్లాడాలి, కేంద్ర మంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తే బాగుంటుంది. కేసీఆర్ ప్రతినిత్యం సమీక్ష చేసేవారు%ొ% ఇప్పుడు సీఎం, మంత్రి కనీసం పట్టించుకోవడం లేదు. గత పాలకుల పుణ్యం కారణంగానే తెలంగాణకు 299 టీఎంసీల తాత్కాలిక కేటాయింపు జరిగింది. తెలంగాణకు 575 టీఎంసీల నీరు తెచ్చుకునేందుకు సెక్షన్ 3 దోహదపడుతుంది. కేవలం నిర్లక్ష్యం, వైఫల్యం, లొంగిపోయిన కారణంగానే నీటి దోపిడి. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య పరోక్ష సంబంధం%ొ% గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో? రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలి, మేమూ కలిసి వస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## హత్యారాజకీయాలు కాంగ్రెస్‌కే అలవాటు

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మతిభ్రమించింది**
**బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు**
**మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి20(సాక్ష్యం): హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే అలవాటు.. బీఆర్ఎస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు అని మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో గండ్రా వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడారు. భూపాలపల్లిలో రాజలింగ మూర్తి హత్యను బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యుడిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హత్య తర్వాత కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతోందని అన్నారు. ఈ హత్యను బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, హరీశ్‌రావుకు ఆపాదించాలని కాంగ్రెస్ శతవిధాల ప్రయత్నించడం దుర్మార్గమని పేర్కొన్నారు. స్థానిక భూవివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగిందని ఎఫ్ఐఆర్ కూడా నమోదైందని వివరించారు. కొందరి ఒత్తిడితో రాజలింగ మూర్తి భార్య నాపై ఆరోపణలు చేస్తున్నారని అని వెంకట రమణారెడ్డి తెలిపారు. ఈ హత్యపై సీబీఐ, సీఐడీ విచారణను కాంగ్రెస్ నేతలు కోరుతున్నామన్నారు. ఎలాంటి విచారణ చేసుకున్నా మాకు అభ్యంతరం లేదని తేల్చిచెప్పారు. మేడిగడ్డపై రాజలింగమూర్తి కోర్టులో కేసు వేశారని.. దాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. మృతుడిపై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయి.. రౌడీ షీట్ కూడా ఉందన్నారు. బీఆర్ఎస్‌పై, నాపై ఆరోపణలు చేయడం ద్వారా విచారణను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హత్యలో అరెస్టయిన వ్యక్తుల పేర్లతో రాజలింగ మూర్తి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి మతి భ్రమించిందని తెలిపారు. బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. అని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి అలవాటు.. బీఆర్ఎస్ హత్యారాజకీయాలను ప్రోత్సహించదు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై కూడా కోమటిరెడ్డి నల్లగొండ మున్సిపల్ ఛైర్మన్‌ను హత్య చేశారని ఆరోపించారు. వేముల వీరేశం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కోమటిరెడ్డి పూటకో మాట మాట్లాడతారు.. ఆయన నోటికి మొక్కాలి. పోలీసులు నిస్పాక్షిక విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని ఆయన కోరారు.

# దేశంలో పెట్టుబడుల ఆకర్షణ

**మొదటిపేజీ తరువాయి..**

తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమొబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం

**మొదటిపేజీ తరువాయి..**

దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు. కాగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ స్వర్ణ విమానావిష్కరణకు మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు స్వస్తివాచనం, విష్వక్సేనారాధన, పుణ్యాహ వాచనం, రక్షాబంధనం పూజలతో మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, అంకురార్పణ, ద్వార తోరణం ధ్వజ కుంభారాధన, అంకురార్పణ హోమం జరుగుతుంది.



హోమాలు, జపాలు, హవనాలు, వేదాలు, పారాయణాలతో పాంచనారసివుడి ఆలయంలో ఆధ్యాత్మికత ఉట్టి పడుతోంది. మరో నాలుగు రోజుల పాటు వానమామలై మఠం 31వ పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 మంది ఋత్వికులతో పంచకుండాత్మక యాగం జరుగుతుంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురం కలిగిన ఆలయంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నిలువనుంది. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో 'విమాన గోపురం' బంగారు పూతను ఆవిష్కరించడానికి ఐదు రోజుల ' కుంభాభిషేకం ', ప్రతిష్టాపన ఉత్సవం బుధవారం ప్రారంభమైంది. పూర్తయిన తర్వాత, యాదగిరిగుట్ట ఆలయం దేశంలోనే ఎత్తైన బంగారు పూతతో కూడిన విమాన గోపురం అవుతుంది. ఇది టిటిడి 33 అడుగుల నిర్మాణంతో పోలిస్తే 55 అడుగుల ఎత్తు ఉంటుంది. కాగా ఈ నెల 23న ఉదయం 11.54 గంటలకు 108 కలశాలతో సుదర్శన లక్ష్మీ నారసింహ దివ్య స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించనున్నారు. స్వర్ణమయమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పంచతల విమాన గోపురం బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులకు ఆకర్షణీయంగా కనువిందు చేయనుంది. దాదాపు రూ. 70 కోట్ల వ్యయంతో జరిగిన బంగారు పూత పనిలో దాదాపు 66 కిలోల బంగారం ఉపయోగించినట్లు తెలిసింది.

**ANDHRA PRADESH TANNERIES LIMITED**
**CIN:** L19110AP1974PLC001711
**Regd.Office:** Leather Complex Area, Nellimerla,Vizianagram District, Andhra Pradesh – 535217. **Tel No:** 022-24934923 **Fax No: 022-24934924**
**Website:** www.aptl.net.in **Email: csaptl12@gmail.com**
**NOTICE TO SHAREHOLDERS WITH RESPECT TO 50th ANNUAL GENERAL MEETING**

**NOTICE** is hereby given that the 50th Annual General Meeting ("AGM") of the Company will be held on Tuesday, March 18, 2025 at 11.00 a.m at Leather Complex Area, Nellimarla, Vizianagram District, Andhra Pradesh- 535 217, to transact the business set out in the Notice of the AGM which will be circulated for convening the AGM. This is in compliance with the General Circular dated May 5, 2020 read with General Circular dated April 8, 2020, April 13, 2020 and subsequent circulars issued in this regard, the latest being 09/2023 dated September 25, 2023 by Ministry of Corporate Affairs (collectively referred to as "MCA Circulars"), Circular No. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 dated 12th May, 2020 read with circular dated January 15, 2021, May 13, 2022, January 5, 2023 and October 7, 2023 issued by the Securities and Exchange Board of India ("SEBI Circulars") and relevant provisions of the Companies Act, 2013 and Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
The Notice of the AGM along with the Annual Report for the Financial Year 2023-2024 ("Annual Report") is being sent only by electronic mode to those Shareholders whose email addresses are registered with the Company/ Depository Participants in accordance with the aforesaid MCA circulars and said SEBI Circulars.
The Notice of the AGM and Annual Report will also be available on the website of the Company at www.aptl.net.in and websites of BSE Limited i.e. at www.bseindia.com and also on the website of Central Depositories Services Limited (CDSL) www.evotingindia.com
The Company is pleased to provide the facility of e-voting to its Shareholders, to enable them to cast their votes on the resolutions proposed to be passed at the AGM by electronic means, using remote e-voting system (e-voting from e place other than venue of the AGM) as well as e-voting during 'the proceeding of the AGM (collectively referred as e-voting"). The Company has engaged the services of Central Depositories Services Limited (CDSL), for providing the e-voting facility to the Shareholders. The instructions for e-voting are provided in the Notice of the AGM.
Shareholders whose Email IDs are already registered with the Company/ Depository, may follow the Instructions for e-voting as provided In the Notice of the AGM:
Members who have still not registered their e-mail ID are requested to get their e-mail ID registered at the earliest as follows:

1. **Shares in Physical Mode**: Please provide Folio No., Name of shareholder, scanned copy of the share certificate (front and back), PAN (self-attested scanned copy of PAN card), AADHAR (self-attested scanned copy of Aadhar Card) by email to M/s Satellite Corporate Services Private Limited, Registrar and Transfer Agent at service@satellitecorporate.com / Company at csaptl12@gmail.com ( Kindly click the following link to download the form: https://www.satellitecorporate.com/
Shares in Dematerialized Mode: please provide Demat account details (CDSL-16 digit beneficiary ID or NSDL-16 digit DPID + CLID), Name, client master or copy of Consolidated Account statement, PAN (self-attested scanned copy of PAN card), AADHAR (self-attested scanned copy of Aadhar Card) to M/s Satellite Corporate Services Private Limited, Registrar and Transfer Agent at www.kyc@satellitecorporate.com or investorservice@satellitecorporate.com (investor services/kyc updation) / Company at csaptl12@gmail.com. for sending the notice through email and also get the details updated in your demat account for future purpose

In respect of shares held in physical form- to all members, after giving effect to valid Updation of PAN and other details – As required under SEBI Circulars dated November 3, 2021 and December 14, 2021, the Company has sent individual letters to all the Members holding shares of the Company in physical form for furnishing their PAN, KYC and Nomination details. Members holding shares of the Company in physical form are requested to go through the requirements hosted on the website of the Company at www.aptl.net.in furnish the requisite details.

**For, ANDHRA PRADESH TANNERIES LIMITED**
**NARASIMHA REDDI AKKINENI**
**Wholetime Director**
**DIN No. 09435476**
**Place: mumbai**
**Date: February 18, 2025**

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని విమర్శిస్తే సహించేది లేదు



**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్**

**కోదాడ ఫిబ్రవరి 20 (సాక్ష్యం)**తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల పైన అబద్ధపు ప్రచారాలు చేస్తే సహించేది లేదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపమ్మ సుధీర్ హెచ్చరించారుగురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో మెంబెర్స్ కలిసి సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల నుండి కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి జీవితాలను అంకితం చేసి ఎక్కడ అవినీతి లేకుండా నీతి నిజాయితీగా రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్న వారిపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరన్నారు.

వైస్ చైర్మన్ బషీర్,మల్లు వెంకట్ రెడ్డి, గునుగుంట్ల శ్రీనివాస రావు,పోలంపల్లి వెంకటేశ్వర్లు,రాపోలి శ్రీను,చింతకుంట్ల సూ ర్యం, తమ్మనబోయిన వీరబాబు, జొన్నలగడ్డ మణెమ్మ, దొంగల నాగ వేణు,పోతుగంటి అభిరామ్ పాల్గొన్నారు.

## సినిమా రంగంలో కోదాడ వాసులు రాణించడం అభినందనీయం



**కోదాడ ఫిబ్రవరి 20( సాక్ష్యం)** సందేశాత్మక చిత్రాలతో కోదాడ వాసులు సినీ రంగంలో రాణించడం అభినందనీయమని అజగవా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మించిన నేనెక్కడున్న సినిమా డైరెక్టర్ కోదాడ పట్టణానికి చెందిన మాధవ్ ను కోదాడను పట్టణ ప్రముఖులు అభినందించారు.గురువారం పట్టణంలోని రాయల్ బేకరీ లో సినిమా యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నేనెక్కడున్న సినిమా డైరెక్టర్ మాధవ్ కోదాడ మాట్లాడుతూ... ప్రస్తుతం జర్నలిజం, సామాజిక కోణంలో నేనెక్కడున్న అనే చిత్రాన్ని హిందీ, తెలుగులో నిర్మించినట్లుగా తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత మారుతి శాంప్రసాద్ రెడ్డి వ్యవహరిస్తున్నారని , హీరో మిమో చక్రవర్తి, హీరోయిన్ శశాచత్రి, ప్రముఖనటులు బ్రహ్మానందం, పోసాని కృష్ణ మురళి, తనికెళ్ల భరణి, షియాజ్ సిండే, మహేష్ ముంజేకర్, ల తో పాటు చాలామంది సినీ పరిశ్రమ నటులు ఉన్నట్లుగా తెలిపారు. ఈనెల 28న ప్రేక్షకులకు ముందు రాబోతున్న చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఓ పిట్ట కథ డైరెక్టర్ చందు ముండేటి ఉన్నారు.

## జర్నలిస్టులకు అండగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా



**కోదాడ ఫిబ్రవరి 20 (సాక్ష్యం)** జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు కొనసాగుతామని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన స్నేహ టీవీ రిపోర్టర్ సోమపంగు వెంకటేశ్వర్లు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తరపున గురువారం వెంకటేశ్వర్లను పరామర్శించారు.. అనంతరం చెక్కును 5000రూ వెంకటేశ్వర్లకు అందజేశారు. ప్రధాన కార్యదర్శి గంధం వెంకట నారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, కలకొండ బుచ్చి రాములు, కుర్ర రామారావు, గడ్డం లక్ష్మీనారాయణ, మొగిలిచర్ల నాగరాజు,సోమపంగు సూర్య తేజ, పాల్గొన్నారు.

## ఐఐటి రాష్ట్ర విభాగంలో అర్జున్ ప్రసాద్‌కు మొదటి స్థానం




**కొండమల్లేపల్లి ఫిబ్రవరి 20 ( సాక్ష్యం) :** ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ( బయో ఐఐటి )(2024-2025) వారు నిర్వహించిన పరీక్షలో మా 7 వ తరగతి ఐఐటి విభాగానికి చెందిన రాష్ట్ర స్థాయి ఎంటెన్స్ లో ఎం అర్జున్ తేజ తండ్రి అంజన్ ప్రసాద్ రాష్ట్ర విభాగంలో మొదటి స్థానం సాధించాడు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీ పరీక్షలో పాల్గొనగా నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించాడు. ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థి పట్ల పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకట్ రెడ్డి , ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థికి ప్రత్యేక అభినందించి సన్మానించారు. విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి కూడా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సంపాదించేలా కృషి చేయాలని సూచించారు.

## చికెన్ తినడం వల్ల ఎలాంటి అనారోగ్యం రాదు



**✻ సోషల్ మీడియా లో పుకార్లు నమ్మొద్దు**
**✻ ఇప్పటివరకు రాష్ట్రం లో బర్డ్ ఫ్లూ కేసు ఒక్కటి కూడా నమోదు కాలేదు.**
**✻ చికెన్ ప్రియులు ఆనందంగా చికెన్ తినొచ్చు**
**ప్రముఖరేడియాలాజిస్ట్ వికాస్ రెడ్డి**

**సాక్ష్యం న్యూస్ (హైదరాబాద్ ప్రతినిధి)** చికెన్ తినడంవలన ఎలాంటిఅనారోగ్యం రాదనీ, చికెన్ ప్రియులు నిస్సంకొంచంగా చికెన్ తినవచ్చని ప్రముఖ రేడియాలోజిస్ట్ వికాస్ రెడ్డి అన్నారు. అస్మా పౌల్ట్రీ ఫార్మ్స జయనప్ పౌల్ట్రీ ట్రేడర్స్ కమ్రుద్దీన్ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోనిమణికొండ 7 టూంబ్స్ రోడ్డులో ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల వంటకాలను ప్రజలకు ఉచితంగా తినిపించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,డాక్టర్లు..వెటటర్నరీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా చికెన్ గురించి వస్తున్నా వార్తలు పూర్తిగా తప్పని అన్నారు. అలాంటి పుకార్లను నమ్మొద్దని సూచించారు. ఎవరో కావాలని ఇలాంటి పోస్టు పెడుతున్నారనీ అన్నారు. రాష్ట్రం లో ఇప్పటివరకు ఒక్క బర్డ్ ఫ్లూ కేసు కూడా నమోదు కాలేదన్నారు. గూగుల్ నుండి ఫేక్ ఫోటోలు తీసుకొని సోషల్ మీడియా లో వైరల్ చేస్తున్నారన్నారు. చికెన్ తినడం వల్ల ఎవరికీ హాని జరుగదని అన్నారు. వాతావరణ మార్పు వల్లకోళ్లకు వచ్చే చిన్న చిన్న వ్యాదులు ఎప్పటికప్పుడు నయం అవుతాయని అన్నారు. 70 డిగ్రీ లఊష్ణ గ్రతచికెన్ ఉడికితే ఎలాంటి వైరస్ అయినా చనిపోతుందినీ తెలిపారు. చికెన్ ప్రియులు ఆనందంగా చికెన్ తినవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ఎం డీ.రియాజ్ ఉద్దీన్ ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ యజమానులు సురేందర్ రెడ్డి కళింగ ఫార్మ్స,రాజేందర్ రెడ్డి విజయ ఫార్మ్స,భాస్కర్ రెడ్డి డైమాండ్ పౌల్ట్రీ,కార్తీక్ సుగుణ ఫార్మ, పాల్గొన్నారు.

## తాటికొండ సాత్విక నవీన్ గౌడ్‌కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత!!

**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పొంబండ గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు, తెలంగాణ జాగృతి జిల్లా కార్యవర్గ సభ్యులు తాటికొండ నవీన్ గౌడ్ సాత్విక పెళ్లిరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ఇరువురిని ఘనంగా శాలువతో సన్మానించి పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.



# కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్

**✻ కేంద్ర బడ్జెట్ పై సీపీఎం నిరసన**
**✻ సీపీఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య**



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని సీపీఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య అన్నారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఎజెండాగా ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునసమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. నిర్మల సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమని అన్నారు.పది సంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అని ఆరోపించారు. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని విమర్శించారు.ధరల నియంత్రణ ఉత్పాదక రంగాలను విస్మరించి దేశంలోని ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడం కోసం ఈ బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. రైతు కూలీల సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ గా ఈ బడ్జెట్ ను అభివర్ణించుకోవచ్చని అన్నారు.కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి భారీ కోతలు విధించారని దేశంలోని రైతాంగం పూర్తి సంక్షోభంలో ఉందని పండించిన పంటలు సరైన దిగుబడి లేక పండిన ఆకొద్ది పంటలను అమ్ముకోవాలంటే మార్కెట్ దళారీల మాయాజాలంలో రైతులు నలిగిపోయారని వీర సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పూర్తిగా పట్టనట్టు వ్యవహరించడం సరైనది కాదని ఈ బడ్జెట్లో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజాల సాయిలు మండల కమిటీ సభ్యులు బసర బోయిన సోమయ్య మద్ది అశోక్ చింతకింది తిరుపతి కొత్తపెల్లి రాజేందర్ మన్నూరు సుధాకర్ లచ్చయ్య మల్లయ్య సిహెచ్ శోభన్ లెనిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మోటర్ల దొంగలను పట్టుకున్న పోలీసులు



**నలుగురి అరెస్ట్ 9 మోటర్లు, బైక్ స్వాధీనం**
**దుగ్గొండి సీఐ సాయిరమ**

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వ్యవసాయ మోటర్ల చోరీకి పాల్పడ్డ నలుగురు నిందితులను ఆరెస్ట్ చేసినట్లు వరంగల్ జిల్లా దుగ్గొండ సీఐ సాయిరమణ తెలిపారు. గురువారం ఖానాపురం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం నర్సంపేట మండలం కొండసముద్రం తండాకు చెందిన జన్ను ముఖేష్ , ధరావత్ రాంసింగ్ ,ధరావత్ మల్లు , హన్మకొండ చింతగట్టు క్యాంపుకు చెందిన ఆకారపు నవీన్ లు ఒక ముఠాగా ఏర్పడ్డారు.ఈనిందితులు అశోక్ గర్ , పర్షనాయక్ తండా శివారులోని పంట కాలువలకు అమర్చిన వ్యవసాయ మోటర్లను రాత్రి వేళల్లో చోరికి పాల్పడి ద్విచక్ర వాహనంపై తరలించి చిలుకమ్మతండాలోని రాంసింగ్ మామ అయిన విజేందర్ ఇంట్లో దాచి పెట్టారు. కాగా మోటర్ల చోరిపై రైతుల పిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీస్ లకు గురువారం అశోక్ నగర్ శివారులోని సంగెం కాలువ సమీపంలో నలుగురు వ్యక్తులు మోటర్లు రిపేరు చేసే పనిముట్లతో అనుమానస్పదంగా కనిపించగా వారిని పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. దీంతో మోటర్ల చోరికీ పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. కాగా నిందితుల నుండి 9 మోటర్లు , పనిముట్లు, ద్విచక్ర వాహనం స్వాధీను చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపురం ఎస్ ఐ రఘుపతి , పోలీస్ సిబ్బంది సంతోష్ , హనున్ వీరస్వామి , లింగమూర్తి , ప్రదీప్, ఎర్రయ్య పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్‌కు హాజరు కానున్న ప్రొఫెసర్ హరగోపాల్

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** కేయు లో మార్చి 21,22 తేదిలలో జరుగు జాతీయ సెమినార్ కు ముఖ్య ఉపన్యాసకులుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్ హజరవుతున్నట్లుకె.యు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో భారతీయ సమాజంలో సంకీర్ణ రాజకీయాలు మరియు సామాజిక పరిస్థితిఅనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ప్రారంభ సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ ని ఆహ్వానించినట్లు కె.యు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు. గురువారం హైదరాబాదులో ప్రొఫెసర్ జి.హరగోపాల్ వద్దకు వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రొఫెసర్ జి.హర గోపాల్ తప్పకుండా జాతీయ సెమినార్ కు హాజరవుతానని మాట ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ ,డాక్టర్ వాడపల్లి నాగరాజు ,రీసెర్చ్ స్కాలర్స్ అంకెళ్ల శంకర్ , కలిపికొండ వినోద్ తదితరులు ఉన్నారు.



## నారాయణఖేడ్ నియోజకవర్గంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 20(సాక్ష్యం న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలలి పట్లోలా సంజీవరెడ్డీయ్ నారాయణఖేడ్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నేడు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం.. నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మద్దతు ప్రకటించారు..ఈ సందర్భంగా పట్లోలా సంజీవరెడ్డీయ్ మాట్లాడు తూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే 50,000 ఉద్యోగాలు నియమించడం జరిగింది.రాష్ట్రంలోని గురుకుల సంక్షేమ కేంద్రాలో మెస్ ఛార్జీలను పెంచి విద్యార్థులకు కార్పొరేట్ హాస్టల్ తరహాలో నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ప్రజా ప్రభుత్వం. పట్టభద్రుల హక్కులను పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని చెప్పారు.రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన ఒరవడిని సృష్టించింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉందని వివరించారు. రాష్ట్రంలో కలిసికట్టుగా అభివృద్ధి జరగాలంటే విద్యావంతుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అవసరం అని అన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు లభించాయని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రులను విస్మరించిందని, తప్పుడు విధానాలతో విద్యార్థుల భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టింది అని విమర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, నిజమైన విద్యావంతుల గొంతుకను శాసన మండలిలోకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మరియు నగేష్ కుమార్ శెట్కార్, మండల ప్రెసిడెంట్ తహీర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

**రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సాక్ష్యం న్యూస్ (మెదక్ ప్రతి నిధి)** గురువారం మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ ల తోను, రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. డాక్టర్ తో వివిధ రకాల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా,అని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది, తదితరులున్నారు.




## సాయిబాబా ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు



**కోదాడ ఫిబ్రవరి 20 (సాక్ష్యం):** మండలంలోని నల్లబండ గూడెం గ్రామంలో షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. దాతలు కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి రాధా దంపతులు, వారి కుమారులు దినేష్ రెడ్డి వరుణ్ రెడ్డి సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. గుడి చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకులు సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌కు టిఎల్‌ఎంను అందజేసిన ఇక్క ఫౌండేషన్



**చిట్యాల ఫిబ్రవరి 20(సాక్ష్యం);** హైదరాబాద్ కు చెందిన ఇక్క ఫౌండేషన్ సహకారంతో 50వేల రూపాయల విలువగల బోధనా ఆభ్యాస సామాగ్రిని చిట్యాల పట్టణంలోని భవిత సెంటర్ అందజేశారు అలాగే చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ పాల్గొని మాట్లాడుతూ భవిత సెంటర్ కు టిఎల్ఎం ను ఇక్క ఫౌండేషన్ ను అభినందించడం జరిగింది. టిఎల్ఎం బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించి పిల్లల మానసిక సామర్థ్యాలకు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు చిలక రాజు శ్రీనివాస్,ఐకేఏ ఫౌండేషన్ సభ్యులు అఖిల్ రెడ్డి,భరత్ చంద్ర గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య,ఐఆర్పి ఆవుల గీత తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవరం సహకార సంఘాన్ని తనిఖీలు చేసిన కోదాడ ఏడిఏ ఎల్లయ్య

**కోదాడ ఫిబ్రవరి 20 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదామును కోదాడ ఏ డి ఏ ఎల్లయ్య గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.గోదాములో ఉన్న ఎరువులను రైతులకు సకాలంలో అందించాలని సూచించారు. సన్న,లావు రకం యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చైర్మన్ నల్లజాల శ్రీనివాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, సీఈఓ ఎస్.కె మౌలాలి, హుస్సేన్ తదితరులు ఉన్నారు..



## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి



* రామంజాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ.
* జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 20 (సాక్ష్యం)** విద్యార్థులకు నాణ్యమైన, విద్య భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.వెంకటపూర్ మండలం రా మంజాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారం గా భోజనం నాణ్యతంగా, రుచికరంగా అందిస్తునారా, విద్య బోదిస్తున్న తీరును కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్స్, వంట గదు లను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు.ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీ చేపటడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 20 ,(సాక్ష్యం న్యూస్ );** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని, ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నదన్నాని కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే, మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోని తరగతి గదులు, శిథిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి చేయూత ఏమాత్రం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ,ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నూతన ముసాయిదాను ప్రవేశపెట్టి వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులను వైస్ ఛాన్సలర్ గా నియమించి విశ్వవిద్యాలయాలలో హిందుత్వ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కుట్రలో భాగంగానే నూతన ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించి చేతులు దులుపుకోవడం కాకుండా అడ్డుకోవాలని వారు సూచించారు. అమెరికాలో భారత విద్యార్థులపై ట్రంప్ దుశ్చర్యలను ఖండించాలని, భారత పౌరుల చేతులకు సంకెళ్లు వేసి అవమానపరుస్తుంటే దేశ ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

భారత పౌరులు అవమానానికి గురికాకుండా గౌరవంగా దేశానికి తరలించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాల ని.లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

## తాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 20 (సాక్ష్యం)** జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశము మందిరం లో జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలం వారిగా మండలం లో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి, పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, మండలంలలో ఉండే పైపు లైన్లు , బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని,వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అన్నారు.గత ఏడాది జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య తలెత్తయో ఆ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.ఈ ఏడాది వేసవి సీజన్ ముగిసేంత వరకు ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరు బావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని,నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లూఎస్ ఎస్.ఈ. మల్లేశం,ఈ ఈ సుభాష్, డి పి ఓ దేవ్ రాజ్, ఆర్ డబ్లూ ఎస్ డి ఇ లు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ కుంగుబాటుపై కేసు వేసిన రాజలింగమూర్తి దారుణ హత్య

* భూపాలపల్లిలో కత్తులు, గొడ్డళ్లతో నరికి చంపిన ఆగంతకులు



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ ఎస్ ప్రభుత్వమే కారణమని కేసు వేసిన భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి(47) దారుణ హత్యకు గురయ్యారు. బుధవారం రాత్రి 7.15 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కత్తులు, గొడ్డళ్లతో ఆయన్ను నరికి చంపారు. రాజలింగమూర్తి వార్డు మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ భర్త. ఆమె 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లి లోని 15వ వార్డు నుంచి భారాస తరపున కౌన్సిలర్ గా గెలుపొందారు.కొద్ది నెలల తర్వాత నాగవెల్లి సరళను బీఆర్ ఎస్ నుంచి బహిష్కరించారు. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాజలింగమూర్తి తన స్వగ్రామం జంగేడుశివారు పక్కీరుగడ్డలో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డును దాటుతున్న క్రమంలో నలుగురు నుంచి ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు మంకీ క్యాపులు ధరించి ఆయన్ను చుట్టుముట్టారు. ఒక్కసారిగా కత్తులు, గొడ్డళ్లతో నరికారు. తలకు బలమైన గాయంతోపాటు కత్తిపోట్ల కారణంగా పేగులు బయటకు వచ్చాయి. స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

**భూ తగాదాలే కారణమా :**

రెండు దశాబ్దాలుగా వరంగల్ కు చెందిన ఓ ప్రముఖ న్యాయవాది ద్వారా భూ సమస్యలను పరిష్కరించేవారు. గతంలో రాజలింగమూర్తిపై పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాలతో పర్యావరణం దెబ్బతింటోందని సింగరేణిపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్లో ఆయన ఫిర్యాదు చేశారు.తన భర్త హత్యకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచి బుర్ర చంద్రయ్య, వార్డు మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబు కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని రాజలింగమూర్తి భార్య సరళ కుటుంబ సభ్యులు ఆరోపించారు.

**హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం :** డీఎస్ పి సంపత్ రావు రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సంపత్ రావు తెలిపారు. ఈ హత్య కేసులో ఇంకా ఎవరిని కస్టడీలోకి తీసుకోలేదని చెప్పారు. హత్య వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టం. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశాం. రాజలింగమూర్తితో హంతకులకు భూతగాదాలు ఉన్నాయి. హత్యకు ఇతర కారణాల కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నాం" అని డీఎస్పీ వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ ఎస్ ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యకు గురయ్యారు. ఈ హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీశారు.

## సంక్షేమ హాస్టళ్ల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి.20. సాక్ష్యం న్యూస్:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగుణంగా సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు విద్యార్డులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ లు, ఎం.పి.డి.ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని సంక్షేమ వసతి గృహాలను రానున్న మూడు రోజులు హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ ల సమన్వయంతో విస్తృతంగా సందర్శించి రోజు వారీ నివేదికలను అందజేయాలి.ఇందులో భాగంగా హాస్టళ్ళలో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి వండే భోజనం శుచిగా శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్డుల మెరుగైన భోధనకు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఖచ్చితమైన మెనూ పాటించాలని, నిత్యావసరాల సరుకుల యొక్క నాణ్యతలను పరీక్షించాలని అన్నారు పారిశుద్ధ్య సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో సాంక్షన్ అయి ఉన్న పనులను ఏజెన్సీ వారితో మాట్లాడి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.రానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు 100% హాజరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులలో వెనుకబడి ఉంటే వారిని గుర్తించి నిపుణులతో ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పించాలన్నారు.జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో చదివే విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు రాత్రి వేళల్లో బస చేసి విద్యార్థుల యొక్క సమస్యలను ప్రత్యేకంగా విని, వారితో మాట్లాడి వారి ఆరోగ్యంపై వివరాలను కనుగొని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు.అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు సంక్షేమ హాస్టల్లో మండల స్థాయి సమావేశాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఆదరపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేసే నిత్యవసర సరుకుల ఏజెన్సీ వారితో మాట్లాడి నాణ్యమైన సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కచ్చితంగా హాస్టల్లో ఉండి విద్యార్థులను ఉదయం 5 గంటలకు మేల్కొల్పి చదివే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ సమావేశంలో సంక్షేమ హాస్టళ్ళ స్పెషల్ అధికారులు జడ్పీ సీఈవో పురుషోత్తం డిఆర్డిఓ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఏ డి సర్వే లాండ్స్ అధికారి నరసింహమూర్తి డి హెచ్ ఓ మరియన్న, డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాం, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, డిఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, మండలాల హాస్టళ్ళ స్పెషల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అధికారులు తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలి



* జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
* ఉదయాదీత్య భవన్లో తహసిల్దారులు, ఎంపీడీవోలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష

**నల్గొండ పిబ్రవరి 20(సాక్ష్యం న్యూస్):** గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీవోలు, తహసిల్దారులను ఆదేశించారు. గురువారం ఆమె ఉదయాదీత్య భవన్లో తహసిల్దారులు, ఎంపీడీవోలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి పైపులు, నల్లాలు తదితర అత్యవసర మరమ్మతులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధుల నుండి చేయించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రైవేటు వ్యవసాయ బోర్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణాలు, గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రూపొందించే వేసవి కార్యాచరణ ప్రణాళికలో స్పష్టమైన రోడ్ మ్యాప్ తయారు చేయాలని, ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, రానున్న 150 రోజులకు ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తాగనీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామీణ ప్రాంతానికి కార్యాచరణ ప్రణాళికను అధ్యయనం చేయడం జరిగిందని, మిషన్ భగీరథ గ్రిడ్ లో అలాగే నీటి సరఫరా లో ఎలాంటి సమస్యలు లేవని, అలాగే అంతర్గత సరఫరా లో ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందని, ఎక్కడైనా హ్యాండ్ పంపులు, తాగునీటి పైప్ లైన్లు మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. తాగు నీటి ట్యాంకులను, ఓహెచ్ఎస్ఆర్లను శుభ్రం చేయించాలని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలని తాగునీటి ట్యాంకులపై తప్పనిసరిగా మూతలు ఉంచాలని తెలిపారు. మిషన్ భగీరథ ఈ ఈ వంశీ కృష్ణ మాట్లాడుతూ వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న ప్లాన్ ఏ, బి, సి కార్యక్రమాలపై వివరించారు. నూటికి నూరు శాతం మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అయ్యే చోట గ్రామపంచాయతీ మోటార్లను వాడవద్దని తెలిపారు. ప్లాన్ సి కింద ఎక్కడ తాగునీటి ఓనర్లు లేని చోట మాత్రమే వ్యవసాయ బోర్లు లీజుకు టీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్రామాలలో తాగు నీటి ట్యాంకులు, పథకాలు, పైపులైన్లు లీకేజీ వంటి ఉంటే తక్షణమే గుర్తించాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## అర్హులైన ప్రజలందరికీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఫిబ్రవరి 20 ,(సాక్ష్యం న్యూస్);** అర్హులైన ప్రజలందరికీ అరు గ్యారంటీ లను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ఏ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జేవి చలపతిరావు అన్నారు. గురువారం సుందర విజ్ఞాన కేంద్రం నుండి బయలుదేరి ఇందిరాపార్క్ వద్ద ప్రజా మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాదిమంది ప్రజలు పక్క ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. 15 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతు భరోసా రైతు బీమా రైతు కూలీలకు ఇస్తానన్నరూ .12 వేలు వెంటనే అమలు చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిర్దిష్టమైన కార్యచరణను ప్రజల ముందు ఉంచాలన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు చేసుకున్నాక , మీ సేవలో దరఖాస్తులు తీసుకోవలసిన అవసరం ఎందుకొస్తుందన్నారు.కార్మికుల వేతనాలు పెంచాలని బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని లేకుంటే మరోసారి తెలంగాణలో మిడిల్ ఉద్యమం ముందుకు వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, కే గోవర్ధన్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుకోటేశ్వరరావు, జాతీయ నాయకులు గాదె ఝాన్సీ వి సంధ్య, ఐఎఫ్టియు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, పిడిఎస్యు జాతీయ నాయకులు మహేష్, వేల సంఖ్యలో ప్రజలు, తదితరులు , పాల్గొన్నారు.

## పాపన్నపేట సబ్ డివిజన్ ఏడీఈగా శ్రీనివాస్...



**సాక్ష్యం న్యూస్ (పాపన్నపేట ఫిబ్రవరి20)** పాపన్నపేట సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడీఈ గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్ కార్యాలయంలో పనిచేస్తున్న ఈ యన బదిలీపై ఇక్కడకు వచ్చారు.ఇదివరకు ఇక్కడ ఇన్చార్జి ఏడీఈ గా పనిచేసిన మోహన్ బాబు మెదక్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు అందుబాటులో ఉంటూ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## వీరభద్రస్వామివారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన సినిహీరో గోపిచంద్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని కురవిలోని శ్రీ వీరభద్రస్వామివారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన సినిహీరో గోపిచంద్ అనంతరంశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను హీరో గోపిచంద్ కు అందజేసిన ఆలయకార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ, దర్మకర్త చిన్నం గణేష్. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై కుయ్.. కుయ్ కూతల వేగం

ఆపద వస్తే ఆపద్బాంధవుడు
బాధితులకు తక్షణ సేవలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 సాక్ష్యం న్యూస్** ఆపద వస్తే ఆపద్బాంధవులా వచ్చే108 సేవలు మరింత వేగవంతం కానున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి మండలానికి నూతన ఆంబులెన్స్ లను సమకూర్చుతుంది.నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పథకాన్ని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కుయ్.. కుయ్.. సేవలను వేగవంతం చేయుటకు కొత్త వాహనాలను అందుబాటులోకి తెస్తున్నారు.విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా డోర్నకల్ కు కొత్త 108 అంబులెన్స్ అందుబాటులోకి వచ్చింది.కోడ్ నేపథ్యంలో ఎవరికి ఇబ్బంది లేకుండా సిబ్బంది పాలకాయలు కొట్టి ప్రారంభించారు. ఈఎంటీలు లింగంపల్లి శ్రీనివాస్,పైలెట్ సైదులు,షమీనా,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలు అందుబాటులో వైద్య సేవలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 20 ,(సాక్ష్యంన్యూస్);** న్యూ లైఫ్ హాస్పిటల్ లో 24 గంటలు వైద్య సేవలు అందించడం జరుగుతుందని హాస్పిటల్ ఎండి డాక్టర్ శంకర్ నాయక్ ,డాక్టర్ స్వప్న తెలిపారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెంలో న్యూ లైఫ్ హాస్పిటల్లో వారి ఆధ్వ ర్యం లో జిల్లాలో మహిళ లకు గత సంవత్సర కాలం నుంచి సుమారు 650 లాప్రోస్కోపీ నిర్వహించారన్నారు. ఎటువంటి సమస్య ఉన్న హాస్పిటల్ లో 24 గంటలు సేవలు అందుబా టులో ఉంటుందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేసు కోవాల్సిన పని లేకుండానే కొత్తగూడెం లోనే అన్ని హంగులతో న్యూ లైఫ్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగిందని,సర్జరీలలో జీరో పర్సెంట్ కూడా ఎటువంటి ప్రమాదాలు జరగలేదని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు సిబ్బంది తో కలిసి కేక్ కటింగ్ చేశారు.

## 14 టైర్స్ లారీ ఓనర్స్ అధ్యక్షుడుగా ఈశ్వర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 20 ,(సాక్ష్యం న్యూస్ ): 14 టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గా దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమంగా బాధ్యత ను నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకీ నవీన్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి కృతజ్ఞతలు తెలిపారు.14 టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 180/2021 కార్యాలయంలో 64 మంది సభ్యులు ఉండగా జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి 41మంది మెజారిటీ సభ్యులతో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేయడం జరిగిందన్నారు. నూతన కమిటీలో కార్యదర్శిగా తట్టవర్తి నాగభూషణం, కోశాధికారిగా తేపర్ల శాంతకుమార్,ఉపాధ్యక్షులుగా పితాని రామ సత్యనారాయణ,సహాయ కార్యదర్శిగా చిమ్ముల రమేష్ ,ఆర్గనైజేషన్ కార్యదర్శిగా షేక్ అబ్దుల్ అఖిల్ , కమిటీ సెంబర్లుగావంక మల్లేష్ చప్పిడి వెంకటరమణ ,బొడ్డు నరేష్ 41 మంది సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సూరపారెడ్డి తరుణ్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు శివ,సీనియర్ నాయకులు పొలామూరి రాజు, సుబ్బారెడ్డీ, జీవరత్నం, తుపూడి శ్రీను, గాండ్ల సురేష్, సాదిని సీతయ్య, బొగ్గుముఠా రాంబాబు, సాంబ, చైతన్య వెంక ట్రావు గౌడ్,లు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం స్వీట్ తినిపించుకొని బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## రాష్ట్రాలు బిల్లు చెల్లించాలే గానీ ఫుడ్ ఆర్డర్ చేయలేవన్నట్లు యూజీసీ కొత్త రూల్స్..




మండి పడ్డ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మీరు బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు అన్న తరహాలో యు జి సి కొత్త నిబంధనలు ఉన్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం తిరువనంతపురంలో కేరళ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యారంగంలో స్వయం ప్రతిపత్తి కావాలన్నారు. యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణలో విద్యా రంగంలో చేపట్టిన కార్యక్రమాలపై డిప్యూటీ సీఎం ప్రసంగించడంతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతోపాటు నిర్వహించాలని మాత్రమే కేంద్రం భావిస్తున్నట్లు యూజీసీ నిబంధనలు ఉన్నాయని మల్లు భట్టి విక్రమార్క మండి పడ్డారు. ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం మొదలు అడ్మిషన్ల వరకు కీలక నిర్ణయాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగిస్తున్నారని విమర్శించారు. ఈ విధానం అమల్లోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయన్నారు. విద్యా రంగం కేంద్రం గుత్తాధిపత్యం కాదని ఉమ్మడి జాబితా లోని అంశం అని గుర్తు చేశారు.ఆయా రాష్ట్రాలు తమ వ్యవస్థలు, ప్రజలకు అవసరమైన విద్యాసంస్థలను నిర్మించుకుంటాయని, ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి పోలిక ఉండదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రమూ అందించలేదని స్పష్టం చేశారు. ఇంతటి ప్రాధాన్యం గల అంశంపై చర్చలకు పరిమితం కాకుండా అంతా కలిసి నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనప్పుడు కేంద్రం తప్పక వినాలని పేర్కొన్నారు. రాష్ట్రాలు కేవలం పరిపాలన విభాగాలుగా మాత్రమే కాదు అవి ఈ దేశ పురోగతికి జీవనాడి వంటివి అన్నారు. రాష్ట్ర విద్యార్థుల నాడి, అక్కడ యువత ఆకాంక్షలు, అధిగ మించాల్సిన ప్రత్యేక సవాళ్లు ఆ రాష్ట్ర ప్రభుత్వాలకే తెలుస్తాయన్నారు.విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేమని మల్లు భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు. రాష్ట్రాల అవసరాలకనుగుణంగా విద్యా విధానాలను రూపొందించాలన్నారు. సహకారం అంటే బలవంతం కాదు సంప్రదింపులని, కేంద్రం నిజంగా సహకార సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే చర్చించాలన్నారు.రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వనులు ఎంత దూరమైనా చేరుతాయని చరిత్ర మనకు చెబుతుందన్నారు.

ఈ సదస్సులో కేరళ సీఎం పినరయి విజయన్, కేరళ ఉన్నత విద్య శాఖ మంత్రి ఆర్ బిందు, కర్ణాటక మంత్రి ఎంసీ సుధాకర్ అవారే, తమిళనాడుకు చెందిన తిరు గోవి చేజియాన్, పంజాబ్ మంత్రి సర్దార్ హరోజ్ సింగ్‌తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలుపుకోవాలి..

ఖమ్మం అర్బన్ : ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం భరోసా ఇవ్వలేని ఏకీకృత పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ.. మార్చి 2న ధర్నా చౌక్ కేంద్రంగా యుద్ధ భేరీ మోగించనున్నామని సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ ప్రకటించారు. యుద్ధభేరి సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ జిల్లాలోని పలు పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలలో యుద్ధభేరి గోడపత్రికలు ఆవిష్కరించారు.పాత పెన్షన్‌ను పునరుద్ధరించడం మినహా మరే ఇతర విధానాలు ఉద్యోగి హక్కులను కాపాడలేవని, సామాజిక భద్రతను కల్పించలేవని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని యన డిమాండ్ చేశారు. 2004లో నూతన పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత.. సీపీఎస్ఈయు దేశవ్యాప్తంగా చేసిన ఉద్యమాల ఫలితంగా అనేక రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం పునరుద్ధరించబడింది. అదేవిధంగా తెలంగాణలో కూడా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ ధర్నా చౌక్‌లో మార్చి 2న తలపెట్టిన యుద్ధభేరి కార్యక్రమం మలిదశ పెన్షన్ పోరాటానికి ఆరంభం మాత్రమేనని శశిధర్ అన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ పాత పెన్షన్ పునరుద్ధరించుకుంటామని స్పష్టం చేశారు. పాత పెన్షన్ సాధనా పోరాటంపై ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాగి సురేష్, జిల్లా కోశాధికారి గుగులోత్ మోహన్, జిల్లా ఈసీ సభ్యులు కమటం నాగేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# 96.770 కిలోల గంజాయి పట్టివేత

* ౨ కార్లు సీజ్, ఆరుగురు నిందితులపై కేసు నమోదు..
* నలుగురు నిందితుల అరెస్ట్, పరారిలో ఇద్దరు..
* పట్టుకున్న గంజాయి విలువ రు. 48,38,500.



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20, సాక్ష్యం: గోదావరిఖని టూ టౌన్ పరిధిలోని 11 ఏ మైన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 96.770 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీ కేసు వివరాలను వెల్లడించారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పెద్దపల్లి జోన్ లో గల గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీసీపీ పెద్దపల్లి శ్రీమతి చేతన ఆద్వర్యం లో ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ పర్యవేక్షణ లో గుట్టు గా తరలిస్తున్న గంజాయి ముఠాను నిన్న గోదావరిఖని టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11ఏ మైన్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా 2 కార్లలో తరలిస్తున్న 96.770 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు 2 వాహనాలు సీజ్ చేసి ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.పట్టుబడిన నిందితుల వివరాలు:-ఏ 1: ఉదయ్ వీర్ తండ్రి జీతారామ్, వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: లేబర్, గ్రామం. దాడ్కి, సయ్యమ్, ఆగ్రా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం,ఏ 2: రాజ్ లోధి సంజు తండ్రి హరి సింగ్, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: మజ్దూర్, గ్రామం ఎదల్పూర్, ధోల్పూర్, రాజస్థాన్ రాష్ట్రం.ఏ3: కేశవ్ ఖరా తండ్రి. లకమన్ ఖరా, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: లేబర్, గ్రామం. బీజాపూర్, ఖుర్జీ, నందేపూర్, సెమల, కోరుపుత్, ఒడిస్సా రాష్ట్రం, (బొలెరో నియో కారు యజమాని)ఏ 5: సోమంత ఖోరా, తండ్రి సైరా సందురే, వయస్సు: 50 సంవత్సరాలు, గ్రామం సెమలే, బీజాపూర్, రోరాపుట్, సిమ్లా, ఒడ్లిస్సా రాష్ట్రం.

**పరారిలో ఉన్న నిందితులు:** ఏ 4. సూరజ్ (వెర్నాకారు యజమాని) ఏ 6: అర్జున్ భోరి, తండ్రి జగదల్పూర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, (సరఫరాదారు).స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు..96.770 కిలోల గంజాయి 2 కార్లు 6 సెల్ ఫోన్లు వివరాల్లోకి వెళ్తే.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో గల గోదావరిఖని టూ టౌన్ పోలీసులు వాహనాలు తనిఖి చేస్తుండగా 11ఏ మైన్ మీదుగా మహారాష్ట్ర కు తరలిస్తున్నారన్న 11ఏ మైన్ స్టేజీవద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అటువైపుగా వస్తున్న కార్లను ఆపి తనిఖీ చేయగా, అందులో 96.770 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకొని విచారించగా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉదయ్ వీర్ , ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కేశవ్ ఖర , సోమనాథ్ ఖర, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజులోధి సంజు అను వారు ఒక ముఠాగా ఏర్పడి గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. చత్తీస్గడ్ రాష్ట్రంలోనీ జగదల్పూర్ నుండి మంథని మీదుగా మహారాష్ట్ర కు తరలిస్తున్న క్రమంలో పక్కాసమాచారం మేరకు పోలీస్ వారు 11ఏ మైన్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీలో పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన 96.770 కిలోల గంజాయి విలువ రు. 48,38,000. ఉంటుందని తెలిపారు. సీపీ మాట్లాడుతూ గంజాయి రహిత కమీషనరేట్ గా మార్చడానికి రామగుండం కమీషనరేట్ పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, అవగాహన కల్పించడం జరుగుతుంది. కమీషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ,గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి సేవించే వారిని వారికి గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా గంజాయిని పండించినా/ అమ్మినా అక్రమంగా రవాణా చేస్తున్నా తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. యువకులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసై తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవడంతో పాటుగా తమ కుటుంబాలను మొత్తం ఇబ్బందులలోకి నేట్టేస్తున్నారని అంతేకాక గంజాయి మత్తులో మరియు డబ్బుల కోసం నేరాలు చేయడానికి సైతం వెనకాడరని తెలిపారు. ఇలా జరగకుండా ఉండాలంటే గంజాయి అనే మహమ్మారిని మనం అందరం కలిసి అంతం చేయాలని గంజాయి రహిత కమీషనరేట్ నిర్మాణం లో అందరు భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఇట్టి ముఠా ను పట్టుకోవడం లో చాకచక్యం గావ్యవహరించి న స్పెషల్ బ్రాంచ్ రామగుండం, టాస్క్ ఫోర్స్ రామగుండం మరియు గోదావరిఖని టూ టౌన్ పోలీసు సిబ్బందినీ పోలీస్ కమీషనర్ అబినందించారు.

## మహా శివరాత్రికి పటిష్ట భద్రత



* జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
* రాజన్న ఆలయ ప్రాంతాలలో ఏర్పాట్ల పరిశీలన

**వేములవాడ, ఫిబ్రవరి 20,(సాక్ష్యం):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 25 నుండి 27 వరకు జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా,జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన అలయంతో పాటుగా అనుబంధ ఆలయాల వద్ద పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణం వీఐపీ, వివిఐపి, జనరల్ పార్కింగ్, శివార్చన, ధర్మగుండం , కల్యాణకట్ట, క్యూ లైన్స్ ,బద్దీ పోచమ్మ ఆలయ ప్రాంగణంతో పాటు మొదలగు ప్రాంతల్లో చేస్తున్న ఏర్పాట్లను పోలీస్, ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే ఆవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణం, వీఐపీ, వివిఐపి, జనరల్ పార్కింగ్, శివార్చన,ధర్మగుండం,కల్యాణకట్ట, క్యూ లైన్స్ ,బద్దీ పోచమ్మ అలయంతో పాటుగా ఇతర ప్రాంతాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సులువుగా దర్శనం అయ్యేలా పట్టణంలో ప్రధాన మార్గాలో రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐ రాజు,ఈఈ రాజేష్, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు మార్కుల కోసం కాదు విజ్ఞానం కోసం చదవాలి



* పాఠశాలను సందర్శించిన డిస్ట్రిక్ట్ సైన్స్ అధికారి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 20 ,(సాక్ష్యం న్యూస్); విద్యార్థులు మార్కుల కోసం కాదు విజ్ఞానం కోసం చదవాలని సింగరేణి సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్,డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు అన్నారు. గురువారం మణుగూరు ఏరియా పివి కాలనీలో గల సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా థింకింగ్ డే ను పురస్కరించుకొని స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు.రాష్ట్రపతి అవార్డు పొందే వరకు మీకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామన్నారు. స్కౌట్స్ ఉద్యమం గురించి దాని వల్ల పొందే ఉపయోగాలు వరల్డ్ థింకింగ్ డే ప్రత్యేకతను పిల్లలకు వివరించారు. అనంతరం 8,9 ,10 విద్యార్థులతో మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా చదువుకోవడానికి తగిన సలహాలు సూచనలు చేశారు. అనంతరం డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు మాట్లాడుతూ విద్యను బట్టి పట్టి మార్కుల కోసం కాదు విజ్ఞానం కోసం చదవాలని రాబోయే పరీక్షలో ఏ విధంగా జవాబులు రాయాలో ఎలా గుర్తుపెట్టుకోవాలో కొన్ని టిప్స్ వివరించారు. సైన్స్ పాఠాలు చదవడంతోపాటు వాటి మూలాలు తెలుసుకోవాలని ఉదయం తెల్లవారుజామున రిలాక్స్ అవుతూ చదవాలని చక్కని ఉదాహరణలతో వివరించి విద్యార్థులను మోటివేట్ చేశారు. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి కావలసిన విలువలు కృషి గురించి తెలిపారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం ఆర్ కళ్యాణి ,సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ బాబు, బి లలిత, తదితరులు ,పాల్గొన్నారు.

## భార్య,అత్తమామలపై కత్తులతో అల్లుడి దాడి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ పోచంమైదాన్ లోరత్న హోటల్ ఎదురుగా, భారతి డిగ్రీ కళాశాల లైన్ లో నివాసం ఉంటున్న జన్ను బాబు కుమార్తె పల్లవి ,ఉర్సు ప్రాంతానికి చెందిన కోట చంద్రశేఖర్ తో ప్రేమ వివాహం జరిగింది. కొన్ని రోజుల పాటు బాగానే కలిసి ఉన్నారని, గత ఏడాది కాలంగా గొడవలు జరుగుతున్నాయి.ఏడాది నుండి దూరంగా ఉంటున్న అల్లుడు చంద్రశేఖర్ గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి భార్య, అత్త, మామ లపై కత్తితో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ముందుగా చంద్రశేఖర్ భార్య పల్లవిపై కత్తితో దాడి చేశాడు. అడ్డువచ్చిన అత్త, మామను సైతం కత్తితో దాడి చేసి గాయపరిచి పరారయ్యాడు. క్షతగాత్రులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.మట్టేవాడ సీఐ గోపిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## సూర పాపయ్య మహోత్సవంలో ఎమ్మెల్యే

వాలీబాల్ పోటీలను ప్రారంభించిన పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 20 ,(సాక్ష్యం న్యూస్); సూర పాపయ్య మహోత్సవం లో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .గురువారం గుండాల మండలం శంభునిగూడెం గ్రామంలో కుంజ వంశస్థులు నిర్వహిస్తున్న సూరా పాపయ్య జాతర మహోత్సవానికి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం మాట్లాడుతూ శంభునిగూడెం గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే పాపయ్య దేవుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆ దేవుని ఆశీస్సులు పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ మండల స్థాయి వాలీబాల్ ఆటల పోటీలో పాల్గొని ప్రథమ బహుమతి గెలుపొందిన టీం సభ్యులకు రూ. పదివేల ప్రైజ్ మనీ ని ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు,సూరా పాపయ్య ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, తదితరులు ,పాల్గొన్నారు.



## జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి

* జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం..
* టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా
* ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం



**వేములవాడ, ఫిబ్రవరి 20, (సాక్ష్యం):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్ 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ లాయక్ పాషా, టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్ లను గురువారం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘం బలోపేతం కోసం, సభ్యుల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. యూనియన్ అభివృద్ధి,పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం పాటుపడతానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తానని, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే నా ధ్యేయమని అన్నారు. తనను సన్మానించిన పాత్రికేయులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్, విష్ణు దేవరాజ్, నాగి సంతోష్, షబ్బీర్, రియాజ్ సంటి రాజేందర్ హరీష్, శ్రీకాంత్, గంగాధర్ ఇమ్రాన్, నయిం, రాజు, గంగాధర్, జునైద్, ఫాహద్, ముషాహిద్, సోహెల్, బాలాజీ, శ్రావణ్ అన్నారు.

## రామక్కతల్లిని దర్శించుకున్న పాయం, తెల్లం,కోరం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 20 ,(సాక్ష్యం న్యూస్); శ్రీ రెక్కల రామక్కతల్లిని పి నపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య దర్శించుకున్నారు. గురువారం ఆళ్లపల్లి మండలం మర్కోడు పంచాయితీ పెద్దూరు గ్రామంలో కొమరం వారి ఇలవేల్పు కొమరం వంశస్థులు నిర్వహిస్తున్న శ్రీ రెక్కల రామక్క జాతర మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దూరు గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే జాతరలో పాల్గొని తల్లీ ని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ,ఆ దేవుని ఆశీస్సులు పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగి ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినవాలీబాల్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో వాలీబాల్ ఆడి క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో అళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామ నరసయ్య , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు,రెక్కల రామక్క ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు .



## ప్రమాద భీమాతో జర్నలిస్టులకు భీమా

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద భీమా ఉపయోగపడుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ జిల్లా టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ



ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో టీఎస్ జేయు సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు గల పలు సమస్యలను జర్నలిస్టు నాయకులు కలెక్టర్ కు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులను గుర్తించాలని కోరారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్ ఆదేశాల మేరకు టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగపురి నాగరాజు లతో పాటు టీ ఎస్ జే యూ జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చిల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎం.శివ కుమార్, యూనియన్ ప్రతినిధులు పి.రాజు, చెల్లోజు నవీన్ చారి, ఓంకార్ , ఆఫ్రోజ్ , గన్ను కార్తీక్, వినోద్ , లక్షమయ్య , పాండు , దేశాయ్ రెడ్డి , చిటుకుల అంజయ్య , గండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు ప్రాంత సమస్యలపై పాలకుల నిర్లక్ష్యం విడనాడాలి

### సమస్యల పై కరపత్రాన్ని విడుదల చేసిన వామపక్ష పార్టీల నాయకులు

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 20 తొర్రూరు ప్రతినిధి
తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని దశల వారి ఆందోళనలో భాగంగా తొర్రూర్ లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యల పై కరపత్రాన్ని వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి,సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్,సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు మాట్లాడుతూ... తొర్రూరులో మంజూరైన వందపడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు



అందుబాటులో ఉండే విధంగా ఉండాలని అన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటంతో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22న తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న,సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్,సిపిఐ తొర్రూర్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్,వీరన్న,జమ్మల శ్రీను, మార్క సాంబయ్య,తిమ్మిడి రవి,ధరావత్ యాకన్న, వెంకన్నతోపాటు మహేందర్ మురళి బాలు తదితరులు పాల్గొన్నారు.

## భార్య ,అత్తమామలపై కత్తులతో అల్లుడి దాడి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ పోచంమైదాన్ లో రత్న హోటల్ ఎదురుగా, భారతి డిగ్రీ కళాశాల లైన్ లో నివాసం ఉంటున్న జన్ను బాబు కుమార్తె పల్లవి ,ఉర్సు ప్రాంతానికి చెందిన కోట చంద్రశేఖర్ తో ప్రేమ వివాహం జరిగింది. కొన్ని రోజుల పాటు బాగానే కలిసి ఉన్నారని, గత ఏడాది కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఏడాది నుండి దూరంగా ఉంటున్న అల్లుడు చంద్రశేఖర్ గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి భార్య, అత్త, మామ లపైహా కత్తితో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ముందుగా చంద్రశేఖర్ భార్య పల్లవిపై కత్తితో దాడి చేశాడు. అడ్డువచ్చిన అత్త, మామను సైతం కత్తితో దాడి చేసి గాయపరిచి పరారయ్యాడు. క్షతగాత్రులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మట్టేవాడ సీఐ గోపిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.




# ప్రమాద భీమాతో జర్నలిస్టులకు భీమా

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత..

జనగామ, ఫిబ్రవరి 20(సాక్ష్యం) : నిరంతరం పని ఒత్తిడిలో ఉండే



జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద భీమా ఉ పయోగపడుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు ఆధ్వర్యంలో జనగామ జిల్లా టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు గల పలు



సమస్యలను జర్నలిస్టు నాయకులు కలెక్టర్ కు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులను గుర్తించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగపురి నాగరాజు లతో పాటు టీ ఎస్ జే యూ జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చిల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎం.శివ కుమార్, యూనియన్ ప్రతినిధులు పి.రాజు, చెల్లోజు నవీన్ చారి, ఓంకార్, ఆఫ్రోజ్, గన్ను కార్తీక్, వినోద్, లక్షమయ్య, పాండు, దేశాయ్ రెడ్డి, చిటుకుల అంజయ్య, గండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి శాసనసభ భవనాలను తిలకించిన విద్యార్థిని విద్యార్థులు

### ఎక్స్పోజర్ హైదరాబాద్ 2025.. పీఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాల

చిట్యాల ఫిబ్రవరి 20(సాక్ష్యం):






చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8,9,10 వ తరగతులకు విద్యార్థిని విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్లడం జరిగింది హైదరాబాదు నగరంలోని చారిత్రాత్మకం ప్రదేశాలైన సాలర్జంగ్ మ్యూజియం,గోల్కొండ కోట, హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభా ప్రాంగణాలను తిలకించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి మాట్లాడుతూ పీఎం శ్రీ పథకానికి ఎంపికైన చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రాత్మక ప్రదేశాలను ఎక్స్పోజర్ హైదరాబాద్ 2025 పేరిట మన ప్రదేశాలను తిలకించడం జరిగింది ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి తెలంగాణ రాష్ట్ర శాసనసభ,శాసనమండలి సభలను సందర్శించిన మొదటి పాఠశాల చిట్యాల జిల్లా పరిషత్ పాఠశాల కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. శాసనసభ,శాసనమండలి భవనం లను తిలకించడానికి అనుమతి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ కార్యదర్శి డాక్టర్ వి నరసింహాచార్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు ఏ పద్మజ,కె శ్రీనివాసులు,ఎన్ సైదులు,సి హెచ్ శంకరయ్య,ఎండి సాదిక్,జీ ఇందిర,కవిత,జి శైలజా,జే మంజుల,సి హెచ్ ప్రసన్న,ఎం సౌమ్య తదితరలు పాల్గొన్నారు.

## మధుబని రైల్వే స్టేషన్ ఘటనలో రైల్వే ఆస్తిని ధ్వంసం చేసిన అల్లరి మూకలపై కఠిన చర్యలు

- మధుబని రైల్వే స్టేషన్ ఘటనలో ప్రత్యేక బృందం ఏర్పాటు
- దోషులను గుర్తించే చర్యలను చెప్పటింది రైల్వే రక్షణ దళం

న్యూఢిల్లీ(సాక్ష్యం):
10 ఫిబ్రవరి 2025న మధుబని రైల్వే స్టేషన్‌లో రైలు ప్రయాణికుల ఒక వర్గం అల్లర్లు సృష్టించి, జయనగర్ – న్యూఢిల్లీ మార్గంలో నడిచే స్వాతంత్ర్య సైనాని ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 12561) ఏసీ కోచ్‌లకు సంబంధించిన 73 కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటన రైలు ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగించింది. ఈ విధ్వంస ఘటనకు సంబంధించిన విచారణ చేపట్టిన తూర్పు మధ్య రైల్వే రైల్వే రక్షణ దళం (ఆర్ పి ఎఫ్) తక్షణమే స్పందించి, రైల్వే చట్టంలోని సెక్షన్లు 145(b), 146, 153 & 174(a) పలు సెక్షన్ ల కింద 168/2025 ద్వారా కేసు నమోదు చేసింది. ఈ ఘటనకు బాధ్యులైనవారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. విచారణలో భాగంగా నిందితులను గుర్తించేందుకు పలు వర్గాల నుండి సమాచారాన్ని సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. దర్యాప్తులో ఒక మైనర్ నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతను తన నేరాన్ని అంగీకరించి, పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. ఇప్పటికీ విచారణ కొనసాగుతుండగా, ఇలాంటి మరిన్ని విధ్వంస ఘటనలకు పాల్పడిన ఇతర వ్యక్తులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రైల్వే రక్షణ దళం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. రైల్వే ఆస్తి ఒక జాతీయ సంపద. దీన్ని ధ్వంసం చేయడం నేరం. ప్రయాణికుల భద్రతను పకడ్బందీగా అమలుచేసేందుకు, రైల్వే రక్షణ దళం రాష్ట్ర ప్రభుత్వం మరియు జీ ఆర్ పి అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలు ముమ్మరం చేసింది. ప్రయాణికుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించడానికి అంకితభావంతో పని చేస్తున్న రైల్వే రక్షణ దళం (ఆర్ పి ఎఫ్ ), రైల్వే ఆస్తిని ధ్వంసం చేసే దుండగులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించదు. ప్రజలకు విజ్ఞప్తి: రైలు ప్రయాణ భద్రతను భంగం కలిగించే విధ్వంసకార్యాలకు పాల్పడకండి. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

## ఉత్తమ్ దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- సమన్యాయంతో కలుపుకుపోయే మనస్తత్వం
- సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి ఇకనైనా నీ బుద్ధి మార్చుకోవాలి
- కాంగ్రెస్ బీసీ నాయకులు స్ట్రాంగ్ వార్నింగ్

కోదాడ ఫిబ్రవరి 20 (సాక్ష్యం)
కోదాడ బీసీ నాయకులను మోసం చేశారంటూ పొదుగు హుస్సేన్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ పై కాంగ్రెస్ బీసీ నాయకులు అతనిపై ధ్వజమెత్తారు..గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కోదాడను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో కోదాడను అగ్రగామిగా నిలుపుట కొరకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అలాంటి వారిపై కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ, వారి మనోభావాలను దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులమే వారికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. అభివృద్ధి ఆశయంతో నియోజవర్గంలో శాంతియుతంగా ప్రజలు జీవిస్తుంటే కులాల పేరుతో విమర్శలు చేస్తే జనమే సహించరని



ఉత్తమ్ దంపతులపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక కార్యకర్త పేరుతో జనాన్ని మోసం చేసేది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజవర్గాల్లో బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీలకు సమచిత స్థానం ఉందంటే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గార్ల చొరవ కాదా అని అన్నారు. అన్ని కులాలను మతాలను వర్గాలను కలుపుకుంటూ హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ,శ్రీనివాసరావు ,కందుల కోటేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, ఒంటి పులి వెంకటేష్,పార సీతయ్య, సుందరి వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ రావు, దేగ కొండయ్య, సైదిబాబు, పి వెంకటేశ్వర్లు, గుండెలు సూర్యనారాయణ, తిప్పిసేటి రాజు, డైరెక్టర్ సూర్యం, సత్యనారాయణ, షరీఫ్, నాగిరెడ్డి,కోటయ్య,ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివితే ఉత్తమ మార్కులు సాధించగలరు

### మండల విద్యాధికారి యన్.శంకర్

సాక్ష్యం న్యూస్ .సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉదయం జరుగుచున్న ప్రత్యేకత పరిశీలించి, విద్యార్థులు ప్రణాళిక





ప్రకారం చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు,సబ్జెక్టు వారు ఎలాంటి సందేహాలు ఉన్నా సబ్జెక్టు టీచర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని,కేవలం నెల రోజులు మాత్రమే సమయం ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు, తరువాత వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో తరగతి వారీగా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా తెలుగు, ఇంగ్లీష్ చదవడం, వ్రాయించడం జరిగిందని మరియు చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు సురేష్ జయంతి సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్లు పాల్గొన్నారని మండల విద్యాధికారి తెలిపారు

## మాకుల పెద్ద చెరువులో చేపలు లూటీ

### ఆర్థికంగా నష్టపోయానని లబోదిబోమంటున్న బాధితుడు సుంకరి శ్రీకాంత్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ



మున్సిపాలిటీ కేంద్రంలోని పెద్ద చెరువు(మాకుల )లో చేపలను కూన్య తండా వాసులు మూడు నెలల నుండి దొంగతనంగా చేపలను పట్టుకుంటున్నారని మత్స్యకారుడు సుంకరి శ్రీకాంత్ మరిపెడ మున్సిపాలిటీ పెద్ద చెరువును లీజుకు తీసుకున్న బాధితుడు విలేకరులతో తన బాధను చెప్పుకున్నారు... రెండు సంవత్సరాలకు గాను పెద్ద చెరువు లీజుకు తీసుకొని సుమారుగా 10 లక్షల రూపాయలు అప్పుగా తెచ్చుకుని పెట్టుబడి పెట్టానన్నారు.. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కూన్య తండా గ్రామస్తులు చెరువు కాపలదారులు లేని సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా కొందరు మూడు నెలల నుండి దొంగతనంగా చేపలు పట్టుకుంటున్నారని రెండు రోజుల క్రితం చెరువులో చేపలు పడుతున్న సమయంలో బానోత్ వెంకన్న,బానోత్ పందు ను పట్టుకోవడం జరిగిందన్నారు..కూన్య తండకు చెందిన మరో 10 మంది దొంగతనంగా చేపలు పడుతున్నారని పట్టుబడిన వారే వాళ్ల పేర్లను తెలియజేశారన్నారు. బంగారం కుదువ పెట్టి,అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నానన్నారు. చెరువులో చేపల దొంగతనం చేసిన వారిపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.. పోలీస్ అధికారులు న్యాయం చేయవలసిందిగా బాధితుడు వేడుకున్నాడు..వారి వెంట మరిపెడ మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కొప్పెర శ్రీనివాస్,గుగులోత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘ కమిటీ

**గీత కార్మికుల సమావేశ అధ్యక్షుడు...గుండగాని లింగయ్య**

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 20 దంతాలపల్లి ప్రతినిధి
తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘ దంతాలపల్లి మండల కమిటీ సమావేశం గురువారం గుండాగాని లింగయ్య అధ్యక్షతనలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు గుండగాని లింగయ్య మాట్లాడుతూ...తెలంగాణ కులగనను సర్వే చేసిన దానికి అనుగుణంగా స్థానిక సంస్థలకు విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కులగణన ప్రాతిపదికనే పార్లమెంట్ లోపల బిల్ పాస్ చేసి రిజర్వేషన్లు అందేవిధంగా చూడాలని అన్నారు,కులగణన సర్వే జనాభా ప్రకారం బడ్జెట్లో వాటర్ కేటాయింపులు చేయాలని అదేవిధంగా డాడి టాపర్ కార్పొరేషన్కు 5000 కోట్లు కేటాయించాలని ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ కిట్టు అందించాలని రక్షణ కవచం అదేవిధంగా పెండింగ్ ఎక్స్గ్రేషన్ చెల్లించాలని గీతా కార్మికులకు సభ్యత్వం ఐడి కార్డులను ఇవ్వాలని ప్రతి గీత కార్మికుడికి మోపెడ్ బైకులు ఇవ్వాలనిఅన్నారు, అంతేకాకుండా ప్రతి జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరణ చేసి చరిత్ర పాఠ్యపుస్తకాల్లో లిఖిస్తూ ప్రభుత్వం నీరా కేంద్రాలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలని గీతా కార్మికులకు సొసైటీకి పది ఎకరాల భూమి ఇస్తూ దాని అభివృద్ధి కోసం హైబ్రిడ్ తాటి వివిధ ఖర్జూర మొక్కలు అందజేసి నీటి సదుపాయం కల్పించాలని గీతా కార్మికులకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇతాది సమస్యలన్నిటిమీద కళు ్ళ గీత కార్మిక సంఘం మండల సదస్సు 28వ తారీఖున దంతాలపల్లి మండల కేంద్రంలో కుల నిర్వహిస్తామని దీనికి రాష్ట్ర అధ్యక్షులు ఎండి రమణ రాష్ట్ర కార్యవర్గ బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరవుతారు కావున గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమములో గోనిగంటి మోహన్, తండా రాములు, మొత్తం అంతయ్య, కొత్త కొమురెల్లి, భూపతియా కన్నా, చీకటి మహేష్, గండి వెంకన్న, సమ్మెట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల అరెస్ట్ అప్రజాస్వామ్యం

**టివిఏసి జెఏసి జాయింట్ సెక్రటరీ బి.చంద్ర బానప్ప**

సాక్ష్యం న్యూస్ (మెదక్ ప్రతి నిది)
తమ న్యాయ పరమైన సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు గాను గురువారం రోజు ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ సౌధకు తరలి వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం ఎంతవరకు సమంజసమని టి విఏసి జెఏసి మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ బి.చంద్రబానప్ప ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సంస్థకు తమ రెక్కల కష్టాన్ని రెగ్యులర్ ఉ ద్యోగులతో పాటుగా దారపోస్తున్నామని, ప్రభుత్వం తమ కష్టాన్ని గుర్తించి రెగ్యులర్ చేయాలని పలుమార్లు జిల్లాలలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు,సమస్యలపై వినతిపత్రాలు సమర్పించినప్పటికి అటు విద్యుత్ సంస్థ గాని,ఇటు ప్రభుత్వం గాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం విద్యుత్ సౌధకు వెళ్తున్న వారిని ఆయా పోలీసు స్టేషన్ లకు తరలించారని,పోలీసు స్టేషన్ లలో తమకు ఉదయం నుండి సాయంత్రం వరకు కనీసం మంచినీరు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు నవీన్,పృథ్వి రాజ్,సోమశేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# తరుణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 20,( సాక్ష్యం న్యూస్ )
పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసి నియోజకవర్గానికి విచ్చేసిన సురపరెడ్డి తరుణ్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి



పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించడం జరిగిందన్నారు. అనంతరం యూత్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు.రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, మండల నాయకులు గండ్ల సురేష్, పొలమురి రాజు, తమ్మిశెట్టి సాంబ,సిద్ధార్థ,నవీన్,బట్టి వెంకన్న తదితరులు, పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సులో చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

**తార్ గ్యాంగ్ లీడర్ మహ్మద్ అరెస్ట్**

**ముగ్గురు నిందితుల పరారీ**

**అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్న పోలీసులకు కు రివార్డు ప్రకటించిన ఎస్పీ**







నార్కట్ పల్లి ఫిబ్రవరి20(సాక్ష్యం)
నార్కట్ పల్లి మండల కేంద్రం లో ప్రైవేటు బస్సులో 25 లక్షల రూపాయలు దొంగిలించిన కేసులో ప్రధాన నించుతుడైన తార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్చంద్ర పవర్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ పిబ్రవరి 9న చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని మౌరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు. బస్ నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పూజిత హెూటల్ వద్ద అల్పాహారాం కొరకు ఆపగా, బస్సు ఎక్కిన నిందితులు బ్యాగులు తనిఖీ చేసి డబ్బులను గుర్తించి దొంగిలించుకుని పారిపోయారు. తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ నార్కట్ పల్లి ఆధ్వర్యంలో నాలుగు బృందాలు సిసియస్ నల్గొండ రెండు బృందాలను ఏర్పాటు చేసి పూజిత హెూటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కిందికి వచ్చి కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగింది నలుగురు వ్యక్తుల ఫోటోలని గుర్తించి అన్ని క్రైమ్ టీంలకు పంపగా పాత నేరస్థుల ఫొటోలతో సరి పోల్చగా వీరు మద్యేప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్ గా సిసిఎస్ పోలీస్ లు గుర్తించి, సిసియస్ సీఐ జితేందర్ రెడ్డి,యస్. ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని,పుష్పగిరి, సత్యనారాయణ లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ లోని థార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుని పట్టుబడి చేసి ఇతని వద్ద నుండి 25 లక్షలు రూపాయలు, ఒక కారు, స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేసి ఈరోజు నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించి కోర్టులో హాజరపరచడం జరిగిందని తెలిపారు. మిగతా ముగ్గురు నిందితులు లైబ్ ఖాన్,అక్రమ్ ఖాన్,మహబుబ్ ఖాన్ లు పరారీ లో ఉన్నారని,గతంలో నిందితుడు అష్రఫ్ పై పూణే (మహారాష్ట్ర) ఇండోర్ జిల్లాలోని సిమ్రోల్ పోలీస్ స్టేషన్, నెల్లూరు జిల్లా సుళ్ళూరు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదయ్యాయి. పరారి లో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుందనీ తెలిపారు.కేసును నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన సి.సి.యస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ కె.నాగరాజు,యస్.ఐలు డి.క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి,సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, కానిస్టేబుల్ సత్యనారాయణ లని ఎస్పీ అభినందించి రివార్డు ప్రకటించారు.

# నైపుణ్యాల పెంపు ద్వారానే ఆర్థిక స్థిరత్వం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల









సంగారెడ్డిలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కాలేజ్ టు కార్పొరేట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేట్ ట్రైనర్ ఏ. మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా తమ జీవిత లక్ష్యాలను నిర్ణయించుకొని వాటిని సాధించుటకు నిరంతరము కృషి చేయాలని, అప్పుడే సమాజంలో విజయవంతమైన జీవితాన్ని గడపగలుగుతారని తెలిపినారు. సమాజంలో ఉన్నత స్థాయిలను అధిగమించిన అబ్దుల్ కలాం లాంటి వారు ఒకనాడు పేదవారేనని, లక్ష్యాల నిర్ధారణలో పేదరికం అడ్డురాదని, కృషితో దేనినైనా సాధించవచ్చునని తెలిపినారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలను జీవిత లక్ష్యాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగించుకోవాలని, వాటి మాయలో పడి తమ జీవితాలను వృధా చేసుకోరాదని తెలిపినారు. వ్యక్తులు ఎవరైనా, ఏ రంగంలో ఉన్నా వారు దేశానికి అందించే సేవ ప్రధానమైనదని దానికి ఉదాహరణగా దేశానికి సైనికులు అందిస్తున్న సేవ ఎటువంటిదో వివరించారు. ప్రస్తుత ప్రపంచము అనేక సంకలిష్టమైన అంశాలతో కూడుకున్నదని వాటి నుండి యువత నేర్చుకొని తమ జీవితానికి ఏది మార్గ నిర్దేశాన్ని ఇవ్వగలుగుతాయో, వాటి ఆధారంగా కృషి చేసినప్పుడే ఉన్నత స్థాయిలో రాణించగలుగుతామని విద్యార్థులకు తెలిపినారు. విద్యార్థులు తమ చదువుపై, తమ పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ఆధారంగా తమ జీవన మార్గాన్ని నిర్దేశించుకున్నప్పుడే ముందుకు సాగుతారని తెలిపినారు. పుట్టుకతో ఏది రాదని మన భవిష్యత్తు మన చేతుల్లో మాత్రమే ఉందని ,మనం జీవన మార్గాన్ని మనం ఎన్నుకొని ముందుకు సాగాలని తెలిపినారు. ఈ ప్రపంచం కలల ప్రపంచ ము కాదని, వాస్తవములో జీవించి, వాస్తవాలను అర్థం చేసుకొని విద్యార్థులు ముందుకు సాగినప్పుడే తల్లిదండ్రుల ఆశయాలను సాధించగలి గిన వారవు తారు అని తెలిపినారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరియొక ముఖ్య అతిథి వై. రంగనాథ్ రాజు సనాతన అనాలటిక్స్ సీఈవో మాట్లాడుతూ ప్రస్తుత మారుతున్న ప్రపంచము చాలా సంక్లిష్టతతో కూడినటువంటిదని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందుబాటులోకి రావడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉందని, దాన్ని మీ దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఉపాధి అవకాశాలపై నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే సమాజంలో రాణించగలుగుతారని తెలిపినారు. విద్యార్థులలో ఉన్న ప్రతి చిన్న ఆలోచనలను ఆచరణ రూపంలో పెడితే అది మనలను సమాజంలో మన కాళ్లపై మనము నిలబడేటట్లుగా చేస్తుందని, విజయానికి మన యొక్క హార్డ్ వర్క్ ఏ ముఖ్యము కాని అదృష్టము కాదని, అదృష్టం అనేది మన స్వసక్తిపైనా ఆధారపడి ఉంటుందని తెలిపినారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఏ విధంగా పొందాలి ఏ నైపుణ్యాలను ఏ విధంగా సంపాదించుకోవాలి, ఏ విధంగా కష్టపడి విజయాన్ని సాధించాలో ఉ దాహరణ పూర్వకంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణకు కృషిచేసిన శ్రీ సత్య సాయి సేవా సమితి సంగారెడ్డి కన్వీనర్ హెచ్ శ్రీనివాస్ డిస్టిక్ యూత్ ఇంచార్జ్ రాజకుమార్ రమణ ప్రిన్సిపల్ విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు భవిష్యత్తులో తమ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు వస్తే తాము పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సంగారెడ్డి కార్యకర్తలు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ్యకుమార్ డాక్టర్ వాణి డాక్టర్ మిథున్ కుమార్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కులకు భంగం కలిగించవద్దు

**జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ అకులపెల్లి మధు**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
బాలల హక్కులను పరిరక్షించే బాధ్యత సమాజంలో అందరిపై ఉందని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపేల్లి మధు పిలుపునిచ్చారు.జిల్లా బాలల సంరక్షణ విభాగం మరియు ఓరుగల్లు హెల్పింగ్ హాండ్స్ బొల్లికుంట సంయుక్త ఆద్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పూలా రవి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆకులపేల్లి మధు మాట్లాడుతూ పౌరులకు ఉన్నట్టుగానే పిల్లలకు కూడా జీవించే హక్కు , అభివృద్ధి పొందే హక్కు, రక్షణ హక్కు , భాగస్వామ్య హక్కులు ఉంటాయని తెలిపారు. వారి హక్కులకు భంగం కలిగించిన 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారితో పని చేయించుకున్న , 18 సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకరమైన పనిలో పెట్టుకున్న అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శారీరకంగా మానసికంగా ఎదిగే వయసులో వారిని పనుల్లో పెట్టుకుంటే




వారి ఎదుగుదల కుంటుపడుతుందన్నారు. వారి ఎదుగుదలకు బాటలు వేయవలసిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు బండ రామలీల మాట్లాడుతూ కిశోర దశ వయసులోనే ఇతరుల నుండి ప్రేమ ఆకర్షణ ప్రలోభాల పేరిట చాలా మంది అమ్మాయిలు మోసపోతున్నారని, అలాంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. చైల్డ్ హెల్ప్ లైన్ అవుట్ రీచ్ వర్కర్ సుష్మ మాట్లాడుతూ బాలలకు ఏమైనా సమస్యలు ఉంటే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందిచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము అవుట్ రీచ్ వర్కర్ శ్వేత, ఉపాధ్యాయులు శ్రీధర్ , కృష్ణ రెడ్డి , కుమార్ , శివాజీ , జయశ్రీ, చందన, పిఈటి జన్ను బాబు, ఓరుగల్లు హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకుడు మచ్చిక రాజు గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాలికకు ఆర్థిక సహాయాన్ని అందించిన మరిపెడ యాదవ సంఘం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 సాక్ష్యం న్యూస్
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు...ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరఫున చిన్నారి



హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది..
ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్, రేఖ రమేష్ యాదవ్, కలంచెర్ల వెంకన్న యాదవ్, ఉడుగుల రాజు యాదవ్, మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్, మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రాజలింగమూర్తి హత్య ఘటనతో ఎలాంటి సంబంధం లేదు

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
రాజలింగమూర్తి హత్యతో నాకు, బీఆర్ ఎస్ కు ఎలాంటి సంబంధం లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజలింగమూర్తి హత్యపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ ఘటనను బీఆర్ ఎస్ కు అంటగట్టేందుకు యత్నిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. నేనే చంపించానని ఆయన అంటున్నారు. బీఆర్ ఎస్ ఎప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదు. మేడిగడ్డ కేసును చట్టపరంగానే ఎదుర్కొంటాం. రాజలింగమూర్తి హత్యతో నాకు, బీఆర్ ఎస్ కు ఎలాంటి సంబంధం లేదు. హత్యపై సీఐడీ, సీబీఐతో విచారణ జరిపి దోషులను శిక్షించాలి. మృతుడి భార్య బీఆర్ ఎస్ నుంచి కౌన్సిలర్గా గెలిచారు. విధానాలు నచ్చక ఆమెను పార్టీ దూరం పెట్టింది. మృతుడి భార్యతో కొందరు తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారు. రాజలింగమూర్తి అనేక భూ వివాదాల్లో కూరుకుపోయాడు. గతంలో రౌడీషీటర్గానూ ఉన్నాడు. ఆయన హత్యకు భూవివాదమే కారణం అని తెలుస్తోందన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి..

### రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 20 ,(సాక్ష్యం న్యూస్ )

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం లో జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ





అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు.రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు.జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామన్నారు.

ఈ సమావేశంలోట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ,ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

### రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 20(సాక్ష్యం)

27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు కోరారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతాడని అన్నారు



. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు.

ఏటూరునాగారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. ఏటూరునాగారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, ఆశ్రమ పాఠశాల పనిచేస్తున్న పండిట్ పి ఈ టి ల ను అప్గ్రేడేషన్ చేయాలని చేయాలని కెజిబివి ఆశ్రమ పాఠశాల పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య ఏటూరునాగారం మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పి. కిరణ్ పి. ప్రసాద్ ఉపాధ్యక్షులు ఎమ్. చిట్టీ బాబు ..తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపురి అధ్యక్షుడు వల్లభనేని అనిల్ బెయిల్ రద్దు సరైనదే : సుప్రీం కోర్ట్

చిత్రపురి అక్రమాల, అవినీతి కి ప్రధాన కారకుడు వల్లభనేని అనిల్ కుమార్ పై క్రైమ్ నెం : 443/2021,రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిల్మ్ డైరెక్టర్ కస్తూరి శ్రీనివాస్ కేసు ఫైల్ చేశారు. దానిపై అరెస్ట్ అయిన వల్లభనేని అనిల్ %జతీ.జూ చీశీ% : 1583/2024 ద్వారా 24-06-2024 నాడు అడిషనల్ మెట్రోపోలీటన్ సెషన్స్ కోర్ట్, ఎల్. బి. నగర్ లో కండిషన్స్ తో బెయిల్ మంజూరు అయింది. అయితే బెయిల్ కండిషన్స్ ని ధిక్కరించి తేదీ 26- 06-2024 నాడు చిత్రపురి ఆఫీస్ లో పత్రికా సమావేశం పెట్టి... పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టినంత మాత్రాన ఇల్లులు రావంటూ... కేసులు పెట్టినవారిని బెదిరించటం, తేదీ 27-06-2024 నాడు జ్యూడిషల్ పరిధిని దాటి వెళ్లొద్దాంటూ ఉన్న బెయిల్ కండిషన్స్ ని కూడా ధిక్కరించి తండ్రికి బాగాలేదంటూ సాకుతో... విజయవాడలో పలు మీటింగ్స్ కి కోర్ట్ అనుమతి లేకుండా వెళ్ళటం, అంతేకాకుండా తేదీ : 04-08-2024 నాడు చిత్రపురి సర్వసభ్య సమావేశం పెట్టి, న్యాయం కోసం న్యాయస్థానాలకు వెళ్లిన దాదాపుగా ముప్పై మందిని సభ్యత్వాలు తీసేస్తున్నానంటూ ప్రకటిస్తూ తీవ్రంగా బెదిరించటం వంటి అంశాలు ను సాక్ష్యాలతో సహా గౌరవ తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో %ఔతీఌ అశీ% : 8752/2024 ద్వారా కస్తూరి శ్రీనివాస్ పిటిషన్ వేయటంతో... సీనియర్ కౌన్సిల్ శ్రీనివాసమూర్తి వాదనలను అంగీకరించిన గౌరవ న్యాయస్థానం బెయిల్ కండిషన్స్ ని వల్లభనేని అనిల్ దిక్కరించాడని తెలుపుతూ బెయిల్ రద్దు చేస్తూ...వారం రోజులలో సరెండర్ అవ్వాలని తేదీ 23-09-2024 నాడు ఆదేశించింది.

తెలంగాణ హై కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ... స్పెషల్ లీవ్ పిటిషన్ నెం : 13523/2024 ద్వారా సుప్రీం కోర్ట్ ని ఆశ్రయించి తేదీ 29-09-2024 నాడు స్టే తెచ్చుకున్నాడు. స్టే తెచ్చుకున్న తర్వాత కూడా వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చిత్రపురిలో



జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లు అన్నీ థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ లకు %చీూజ% లు జారీ చేస్తూ, తద్వారా లక్షల రూపాయలు అక్రమంగా సభ్యుల దగ్గర వసూలు చేస్తూ... గౌరవ న్యాయస్థానాలంటే లెక్కలేని విధంగా వ్యవహరిస్తూ ఉండటంతో... పిటిషనర్ శ్రీనివాస్...థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ కోసం శేరిలింగంపల్లి ఎస్. ఆర్. ఓ కి ఇచ్చిన %చీూజ% లను కూడా సుప్రీం కోర్ట్ కి సాక్ష్యాలతో సహా అందింటంతో... వల్లభనేని అనిల్ కి ఇచ్చిన స్పెషల్ లీవ్ పిటిషన్ ని తేదీ 20-02-2025 రోజున రద్దు చేస్తూ... గౌరవ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం బెయిల్ రద్దు చేయటం సరైన చర్య అని, బెయిల్ కండిషన్స్ ని దిక్కరిస్తే సహించేది లేదని, కోర్ట్ ఆదేశాలను పాటించాల్సిందే అంటూ... తక్షణమే సరెండర్ అవ్వాలని ఆదేశించింది.

సుప్రీంకోర్ట్ ఆదేశాల పట్ల వల్లభనేని అనిల్ కుమార్ %ం% కమిటీ ద్వారా మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కో ఆప్ కమీషనర్ ఉదయ్ కుమార్, జిల్లా అధికారి సుధాకర్ గార్ల ద్వారా ఇల్లు కోల్పోయి, గౌరవ తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో న్యాయంకోసం పోరాడుతున్న చిత్రపురి ఉద్యమకారులు, మహిళలు, వృద్ధులు మరియు ఇతర బాధితులు హర్షం వ్యక్తం చేశారు. వల్లభనేని అనిల్ కుమార్ %ం% కమిటీ మరియు తెలంగాణ కో ఆపరేటివ్ అధికారుల మూలంగానే మేము ఇళ్ళ కోసం కోర్ట్ ల చుట్టూ గత నాలుగు - ఐదు సంవత్సరాల నుండి తిరుగుతున్నామని, మొత్తం అధికారులు చిత్రపురి కమిటీ తో కుమ్మక్కయ్యి నాటకాలు చేస్తున్నారని, ఒక ఫేక్ ఆలోట్మెంట్ %ం% రిజిస్ట్రేషన్ చేయించుకున్న సృజన అనే టీవీ 9 మాజీ ఉద్యోగినిని ఆఫీసియల్ ఫైవ్ మెన్ కమిటీ లో మెంబెర్ గా పెట్టి మొత్తం 134 అక్రమ రిజిస్ట్రేషన్ లు చేయాలని అధికారులు చూస్తున్నారని బాధితులు తెలిపారు. అయితే సైబరాబాద్ పోలీస్ కమీషనర్ మహంతి గారు బాధితులకు అండగా ఉంటూ న్యాయం చేస్తున్నారని, త్వరలో మాకు కూడా గౌరవ తెలంగాణా ఉన్నత న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం జరుగుతుందనే భావిస్తున్నామని తెలుపుతున్నారు.

## కార్మిక శ్రేయస్సు సీఐటీయూ లక్ష్యం.!

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె, మల్లికార్జున్.!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.

శివ్వంపేట మండలం లోని శభాష్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుగుణ ఫుడ్స్ పరిశ్రమలో గుర్తింపు ఎన్నికల






సందర్భంగా గేట్ మీటింగ్ లో యూనియన్ అధ్యక్షులు జె మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు శ్రేయస్సు సీఐటీయూ లక్ష్యం అన్ని చారిత్రాత్మక వేతన ఒప్పందం చేసి, పర్మినెంట్ చేసిన చరిత్ర సిఐటియుకి ఉందని ఆయన అన్నారు.

రేపు జరిగే గుర్తింపు ఎన్నికల్లో భారీ మెజారిటీతో కార్మిక వర్గం గెలిపించాలని , కార్మిక వర్గాన్ని కోరారు. రాబోయే కాలంలో మెరుగైన వేతన ఒప్పందంతోపాటు, కార్మిక శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు.మెదక్ జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులచేత పరిశ్రమ యజమాన్యాలు 10 నుంచి 12 గంటలు పని చేయిస్తున్నారని .వలస కార్మికులకు వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయకుండా శ్రమ దోపిడి పరిశ్రమ యజమాన్యాలు చేస్తున్నాయి.సీఐటీయూ పోరాటాలు చేసిన చోట కనీస వేతనాలు పరిశ్రమల యజమాన్యాలు అమలు చేస్తున్నాయని అలాగే రాబోయే కాలంలో పరిశ్రమలలో కనీస వేతనాలు అమలు చేయని చోట అమలు చేసే విధంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమలలో లేబర్ అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. వెంటనే కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాలుగా 71 షెడ్యూల్ పరిశ్రమలలో కనీస వేతనాలజీవోలను సవరించలేదన్నారు.గతంలో కనీస వేతనాల సలహా మండలి సభ్యులు గా ఉన్నప్పుడు అనేక సార్లు కనీస వేతనాలు సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళాను అన్ని ఆయన అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ ల గా చేసి కార్మికుల హక్కులను హరిస్తుందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కార్మికుల పట్ల మొండివైఖరిని చూపుతోందన్నారు. రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గంతో పాటు, కేంద్ర కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒకరే లేబర్ అధికారి ఉండడంతో పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే మెదక్ సిద్దిపేట జిల్లాలకు జిల్లా లేబర్ అధికారి ని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, పరిశ్రమ ప్రధాన కార్యదర్శి యాదగిరి,మల్లగౌడ్, భాస్కర్, కుమార్, శేఖర్, నాగరాజు, ఇంద్రేష్ రవీందర్ , రాజశేఖర్ ఇండస్ మెడికేర్ పరిశ్రమ నాయకులు తిరుపతి సుగుణ హేచరీ జనరల్ సెక్రెటరీ సాయిలు,రాజు,షబ్బీర్, దితరులు పాల్గొన్నారు

## ఏసీబీకి బలైన మరో అధికారి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 20,( సాక్ష్యం న్యూస్)

లంచం తీసుకుంటూ వ్యవసాయ శాఖ అధికారి ఏసీబీ డి.ఎస్.పి రమేష్ ఆధ్వర్యం లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వివరాల్లోకెళ్తే గురువారం విశ్వసనీయ సమాచారం మేరకు అశ్వాపురం మండలంలో స్థానిక రైతు పత్తి అమ్ముకునేందుకు అనుమతి కొరకు మండల వ్యవసాయ అధికారి శాంతన్ కుమార్ రూ.ముప్పై వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిర్యాదుదారుడైన రైతు వివరాలు గోప్యంగా ఉంచాలని కోరారు.ఎవరైనా లంచాలు అడిగితే టోల్ ఫ్రీ 1064 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లు శేఖర్, సట్ల రాజు, తదితర సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలి..

- పరీక్ష కేంద్రాలలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలి..
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 20 సాక్ష్యం న్యూస్ )

ప్రశాంత వాతావరణంలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని, అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఎస్పి రోహిత్ రాజ్ ఐపిఎస్ అన్నారు . గురువారం ఐడి ఓ సీ కార్యాలయసమావేశ మందిరంలో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి



సమన్వయ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరు చరవాణి తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సు సర్వీసులు నడిచేలా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలనిసూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను చేర్చడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల ఏరియాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని, ఇందుకు గాను కస్టోడియన్, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సులోచన రాణి కొత్తగూడెం ఇల్లందు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు శేషంజన్ స్వామి, శ్రీకాంత్,సుజాత, తదితరులు , పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

- పరిమితికి మించి ఇసుకను తవ్వినట్లయితే కఠిన చర్యలు
- ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో తనిఖీలను తీవ్రతరం చేయాలి
- ఇసుక రీచ్ ల వద్ద సీ సీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- ఇసుక రీచ్ లను ఎంపీడీవోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించాలి
- వారంలోగా కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్ ల పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం
- ఇసుక అక్రమ రవాణా అధికారులతో కలెక్టర్ సమావేశం

నల్గొండ పిబ్రవరి 20(సాక్ష్యం న్యూస్):

ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా నిఘాను, తనిఖీలను తీవ్రతరం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో ఉదయాదిత్య భవన్లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఆయా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు, అనుమతించిన వారికి మాత్రమే ఇసుకను తీసుకువెళ్లే అధికారం





ఉందని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు ఇసుక రీచ్ ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు, హైరెజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన ఇసుక రీచుల వద్ద డ్రోన్ సర్వే సైతం చేయించడం జరుగుతుందన్నారు. పరిమితికి మించి ఇసుకను తవ్వినట్లయితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్ లను ఎంపీడీవోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించి వారంలోగా పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి కొన్ని ఇసుక రీచుల ద్వారా అనుమతితో, అలాగే అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా జరగకుండా ఎంపీడీవో, తహసిల్దార్, పోలీస్, మైనింగ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో 24 రీచ్ లలో ఇసుకను తీసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిని బలోపేతం చేస్తామని, ఇందుకు పోలీసు సహకారం కావాలని జిల్లా ఎస్పీతో కోరారు. ప్రతి కొత్త రీచ్ ను ఎంపీడీవో ప్రత్యక్షంగా పరిశీలించాలని చెప్పారు. నది లోతట్టు ప్రాంతంలో ఇసుక తవ్వడానికి వీలులేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను గట్టిగా అరికట్టాలని, ఇందుకు సంబంధం ఉన్న ప్రతి శాఖ అధికారి గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా 31 గ్రామాలలో ఇండ్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని, అనుమతించిన ఇండ్లకు మాత్రమే ఇసుకను మంజూరు చేయాలని, ఈ విషయంలో ఎంపీడీవోలు తహసిల్దార్లు పూర్తి కఠినంగా ఉండాలని, అలాగే గృహ నిర్మాణ శాఖ పీడీ సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. శాంక్షన్ మంజూరు పత్రం ఇస్తేనే ఇసుక ఇవ్వాలని పునరుద్ఘాటించారు. ఇసుకకు సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యంగా ఉండవద్దని, అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇసుక పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు వెంటనే స్పందించాలని తెలిపారు. అనుమతించిన ఇసుక రీచ్ ల వద్ద, ముఖ్యంగా లోడింగ్ పాయింట్ల వద్ద సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుకను తవ్వేందుకు అనుమతి ఉంటుందని, సాయంత్రం 5 దాటిన తర్వాత ఎవరైనా లోడింగ్ పాయింట్ల వద్ద ఇసుకను తవ్వినట్లయితే కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు గాను గడచిన నాలుగు నెలల క్రితమే జాయింట్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీములన్ని మరోసారి గుర్తించిన ఇసుక రీచులన్నింటిని సందర్శించాలని అన్నారు. ఎక్కడ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా అయ్యే అవకాశాన్ని కల్పించవద్దని ఆయన కోరారు. తహసిల్దారులు ఎక్కడైనా ఇసుకకు అనుమతులు ఇస్తే ఒక కాపీని పోలీస్ డిపార్ట్మెంట్ కు ఇవ్వాలని కోరారు. దేవరకొండ ఏసీపీ మౌనిక మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తీసుకు వెళ్లే వారికి అలా తీసుకువెళ్లకుండా కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఇప్పటివరకు ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టగలిగామన, ఇకపై కూడా సంయుక్త బృందాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచులను తక్షణమే సందర్శించి వివరాలు ఇవ్వాలని, రిజర్వాయర్ల నుండి ఇసుకను తీసుకు వెళ్లినప్పుడు అలాగే ఇసుక డంప్ చేసే ప్రాంతం వద్ద రిజిస్టర్లను నిర్వహిస్తే అక్రమ రవాణాను అరికట్టవచ్చు అని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీలు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఎపిలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదు

### టారిఫ్ విడుదల చేసిన ఎపి ఇఆర్‌సి

తిరుపతి,ఫిబ్రవరి20(సాక్ష్యం): ఎపిలో విద్యుత్ ఛార్జీల పెంపు లేకుండా ఏపీ ఈఆర్సీ.. విద్యుత్ ఛార్జీల టారిఫ్ విడుదల చేసింది. ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ఈ సందర్భంగా ఈఆర్సీ ఛైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ ప్రకటించారు.. 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల టారిఫ్‌లను ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఛైర్మన్ గురువారం తిరుపతిలో విడుదల చేశారు.. మార్చి 31 లోపు విద్యుత్ ఛార్జీల టారిఫ్ విడుదల చేయాలి.. కానీ, ఫిబ్రవరిలోనే చేస్తున్నాం అని ఈ సందర్భంగా వెల్లడించారు ఠాకూర్ రామ్‌సింగ్.. ఏ విభాగంలో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని స్పష్టం చేశారు.. మూడు డిస్కమ్ ల ద్వారా రాబడి రూ.44,323 కోట్లుగా అంచనా వేశామని.. మూడు డిస్కమ్ ల పరిధిలో వ్యయం అంచనా రూ. 57, 544 కోట్లుగా ఉండొచ్చని పేర్కొన్నారు.. రాబడి, వ్యయాల మధ్య అంతరం రూ. 12,632 కోట్లుగా ఉండొచ్చని.. అంతరాన్ని భరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.. దీంతో గృహ వినియోగదారుల టారిఫ్ పెంపు లేదని ఈఆర్సీ ప్రకటించింది.. వ్యవసాయం, ఉద్యోగుల నర్సరీలు, ఆక్వా కల్చర్ రైతులు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్, రాయితీలకు సంబంధించి ఆమోదం తెలిపింది ఈఆర్సీ.. స్వల్పకాలిక విద్యుత్ అవసరాల కోసం వాస్తవిక అంచనా కోసం డిస్పాచ్ ద్వారా నిర్ణయం తీసుకున్నారు.. రైలు, నౌక మార్గాల ద్వారా బొగ్గు సేకరణ కోసం ఏపీ జెన్కోకు ఏపీఈఆర్సీ అనుమతించింది..

## ముంబై రవాణా, ప్రణాళికలపై అధ్యయనం

### అక్కడి అధికారులతో మంత్రి నారాయణ బృందం భేటీ

ముంబై,ఫిబ్రవరి20(సాక్ష్యం): ముంబై రోడ్లు అభివృద్ధి, మెట్రో రైలు ప్లానింగ్, రవాణా ప్రణాళికలు, ఇళ్ల నిర్మాణం, రీజినల్ డెవలప్మెంట్, నిధుల సమీకరణపై మంత్రి నారాయణ బృందం అధ్యయనం చేసింది. అమరావతిలో కొత్త నిర్మాణాలకు వెళుతున్న క్రమంలో ముంబై నగరంలో నిర్వహణ తీరును పరిశీలించారు.

మంత్రి బృందానికి అక్కడి అధికారులు పలు అంశాలను వివరించారు. ముంబై మహానగరంలో విదేశీ పెట్టుబడుల సహకారంతో మౌళిక వసతులను అభివృద్ధి చేస్తున్న విధానాన్ని మంత్రికి ముంబై మెట్రో పాటిటన్ రీజియన్ అధికారులు వివరించారు. మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు ముంబైలో పర్యటిస్తున్నారు.. మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ఇతర అధికారులు.. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ, సిడ్కో అధికారులతో సమావేశమయ్యారు.. ఈ సమావేశంలో ఎంఎంఆర్‌డిఎ ప్లానింగ్ డైరెక్టర్ శంకర్ దేశ్ పాండే, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.. అయితే, ముంబై ఈ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.. ముంబైలో రోడ్లు, మెట్రో రైలు, హౌసింగ్ ప్రాజెక్టులను ఇదే చేపడుతోంది.. ఇక, ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం నిధుల సమీకరణ చేస్తున్న విధానాలు అడిగి మంత్రి నారాయణ తెలుసుకున్నారు.. ముంబై మహానగర అభివృద్ధిలో తీసుకుంటున్న విధానాలను ఏపీలోని నగరాల అభివృద్ధికి అనుసరించే ఆలోచనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నట్టుగా తెలుస్తుండగా.. అందులో భాగంగానే మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు.. ముంబైలో పర్యటిస్తున్నట్టుగా తెలుస్తోంది.

## ఎపి ఫైబర్ నెట్‌లో ముగ్గురు అధికారుల తొలగింపు

### ఎండి దినేశ్ కుమార్ తిరోగమన చర్యలతో నష్టం
### సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి20(సాక్ష్యం): ఏపీ ఫైబర్ నెట్‌లో ముగ్గురు ఉన్నతాధికారులను వెంటనే తొలగిస్తున్నామని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఏపీ ఫైబర్ నెట్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ పప్పు భరద్వాజ, బిజినెస్ అండ్ ఆపరేషన్స్ హెడ్ గంధంశెట్టి సురేశ్, ప్రొక్యూర్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్‌ను తొలగిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు సంస్థ కార్యాలయంలో నిర్వహించి మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. సంస్థలో 400 మందిని తొలగించాలని ఆదేశాలిచ్చినా వారు పట్టించుకోలేదు. ఉద్యోగుల తొలగింపు ఆదేశాలపై ఫైబర్ నెట్ ఎండీ, ఈడీ సంతకాలు చేయలేదు. ఉద్యోగులకు జీతాల రూపంలో సంస్థ సొమ్ము చెల్లించారు. ఫైబర్ నెట్‌కు జీఎస్టీ అధికారులు రూ.377 కోట్లు జరిమానా విధించారు. గత నెలలో జరిమానా విధించినా అధికారులు నా దృష్టికి తీసుకురాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలైనా నెట్‌లో పురోగతి లేదు. సంస్కరణలు తేవాలని చూస్తున్నా అధికారులు సహకరించడం లేదు. రూపాయి కూడా ఆదాయం తీసుకురాలేకపోయాం. 8 నెలల్లో ఒక్క కొత్త కనెక్షన్ కూడా ఇవ్వలేక పోయాం. మేం నిర్ణయం తీసుకున్నాక అనుమతి ఇచ్చేందుకు జాప్యం ఎందుకు? ఫైబర్‌నెట్ సంస్థ ఇప్పటికే కష్టాల్లో ఉంది. ఎండీగా దినేశ్‌కుమార్ ఆగస్టులో వచ్చినా ఒక్కరోజూ సమీక్షించలేదు. ఆయన ఒక ఆపరేటర్‌నూ కలవడం లేదు. ఈ ప్రభుత్వంపై జరుగుతున్న కుట్ర అనుకోవాలా..సంస్థను చంపేయాలని దినేశ్‌కుమార్ భావిస్తున్నారా..గత ప్రభుత్వంలో ఉన్నట్లే ఆయన పనిచేస్తున్నారు. కనీసం టార్గెట్లు పెట్టడం లేదు. సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించడం లేదు. ఫైబర్ నెట్ సిబ్బందికి అక్రమంగా 3 నెలలు జీతాలు చెల్లించారు. జీతాల మొత్తాన్ని ఎండీ దినేశ్‌కుమార్, ఉన్నతాధికారుల నుంచి వసూలు చేయాలి. మొత్తం రికవరీ చేయాలని అడ్వకేట్ జనరల్, సీఎస్‌కు లేఖ రాస్తా. ఆదాయపన్ను చెల్లింపులోనూ జాప్యం చేశారు. నేను విషయం కనుక్కుని చెల్లించి రూ.30కోట్లు ఆదా చేశా. 2019-24 మధ్య అక్రమాలపై విజిలెన్స్ విచారణకు సహకరించలేదు. ఫైబర్‌నెట్ అధికారులు ఎలా పనిచేస్తున్నారనేందుకు ఇవన్నీ నిదర్శనం. ఉన్నతాధికారులు రాజద్రోహం చేస్తున్నారు.. ఇది క్షమించరాని నేరం అని జీవీ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## కూటమి నేతల్లో ఎక్కడా సమన్వయ లోపం లేదు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(సాక్ష్యం):
ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో సిఎం రేఖాగుప్తా ప్రమాణ స్వీకారానికి గురువారం హాజరైన ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయానని.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ఏపీని జగన్ అప్పుల కుప్పగా మార్చారని.. అందువల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. అయినా ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని.. నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్య ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ని సమావేశాలకు దూరంగా ఉండడంపై సోషల్ మీడియాలో పలు రకాల చర్చలు జరుగుతున్నాయి.. అయితే, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి.. ఎన్డీఏ సమావేశానికి హాజరైన పవన్ కల్యాణ్.. మీడియా చిట్‌చాట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో సమన్వయంతోనే కలిసి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. వెన్ను నొప్పి కారణంగానే ఏపీలో కొన్ని సమావేశాలకి హాజరుకాలేకపోయానన్న ఆయన.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు.. ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారం వేదికపై ఎన్డీఏ నేతలను అందరినీ పలకరిస్తూ ముందుకు సాగిన ప్రధాని మోడీ.. ఏపీ డిప్యూటీ సీఎంను ప్రత్యేకంగా పలకరించారు.. ఇద్దరి మధ్య సరదా సంభాషణ సాగినట్టు ఆ దృశ్యాలను చూస్తుంటే స్పష్టమవుతుండగా.. ఆ ర్వాత మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. మీరు హిమాలయాలకు వెళు_న్నారా? అంటూ ప్రధాని మోడీ ప్రశ్నించారని.. వేదిక పైకి వచ్చే సమయంలో ఎన్డీఏ నేతలందరినీ పలకరించిన మోడీ.. ప్రత్యేక వస్త్రధారణలో ఉన్న పవన్‌ను చూసి కొద్దిసేపు ముచ్చటించారు.. మోడీ ఏం మాట్లాడారని మీడియా ప్రతినిదులు ప్రశ్నించగా.. వివరాలు వెల్లడించిన ఆయన.. ప్రధాని నాపై చాలాసార్లు జోకులు వేస్తుంటారు..

# ప్రజల కోసం అసెంబ్లీకి పోతారా లేదా

### ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారా లేదా
### ప్రజలు ఎన్నుకున్నది ఇంట్లో కూర్చోవడానికి కాదు
### వైసిపికి సవాల్ విసిరిన పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

విజయవాడ,ఫిబ్రవరి20(సాక్ష్యం): అసెంబ్లీకి వెళ్లే అంశంపై వైసీపీ పాలసీ ఏంటో చెప్పాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజల పక్షాన పోరాడుతారా లేదా చెప్పాలన్నారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసిందని విమర్శించారు. దమ్ముంటే తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. వైసీపీ నేత బొత్స సత్యనారాయణపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు ఖాళీగా ఉన్నది ఎవరో, రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్నది ఎవరో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వైసీపీపై వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుందని ఆక్షేపించారు. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా ఉన్నదెవరో తెలుసునని విమర్శించారు. ఐదేళ్లలో ఎలాంటి పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. ఐదేళ్లు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారని ఎద్దేవా చేశారు. అధికారం అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారని మండిపడ్డారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారని విమర్శించారు. ప్రజల సంపదను ప్యాలెస్‌కు మళ్లించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారని తెలిపారు. ఐదేళ్లు పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారని మండిపడ్డారు. 151 సీట్ల నుంచి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. అయినా కూడా మీ వైఖరీలో మార్పు రావడం లేదని విమర్శించారు. చివరకు ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు



బుద్ధి చెప్పారని అన్నారు. మిర్చి రైతుల కష్టాలపై వైసీపీ కంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని తాము ప్రశ్నించామని తెలిపారు. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు తీసుకురావాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలను వెంటనే అమలు చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు. ప్రతి నెల కూటమి హామీలపై ఏపీ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని గుర్తుచేశారు. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి.. 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం మీకుంది కాబట్టి.. వైసీపీని శాసన సభకు వెళ్లాలని డిమాండ్ చేశామన్నారు. రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని వైసీపీని అడిగామని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే, వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లాలని కోరితే.. ప్రజల పక్షాన నిలబడాలని అడిగితే.. వ్యక్తిగత అజెండా అంటూ వైసీపీ నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా దాటవేయడం మీ అవివేకానికి నిదర్శనమని ఆక్షేపించారు. మళ్లీ మళ్లీ వైసీపీని అడుగుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

# మిర్చి రైతులను ఆదుకుని తీరుతాం

### కేంద్రం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లాం
### ధరలు పడిపోవడంతోనే రైతులకు నష్టం
### ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(సాక్ష్యం): మిర్చి రైతులను ఆదుకొంటామని.. వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆ క్రమంలో కేంద్రం ఎదుట కొన్ని ప్రతిపాదనలు ఉంచామని చెప్పారు. అంశంపై సమీక్ష చేసి.. ఏ విషయం శుక్రవారం చెబుతారని తెలిపారని ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని తాము కోరినట్లు తెలిపారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అవుతోందని వివరించారు. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది ధరలు పడిపోయాయన్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలని కేంద్ర మంత్రిని తాము కోరామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మిర్చి ఎగుమతులను ప్రోత్సహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఇక ధరల స్థిరీకరణ కోసం ఆలోచన చేస్తున్నామన్నారు. అందుకోసం కేంద్ర వాణిజ్య శాఖతో సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం సేకరించాలంటే కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేలా పని చేస్తున్నామన్నారు. ఇక బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం కోరామని చెప్పారు. అందులోభాగంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో తాను చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు జల్‌జీవన్ మిషన్ గురించి సైతం తాను మాట్లాడానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను సరిగా ఉ



పయోగించుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల.. జల్‌జీవన్ మిషన్ కింద రూ.27 వేల కోట్లే వస్తోందని.. కానీ ఇంకో రూ.54 వేల కోట్లు కావాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. ఈ రోజు కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో.. రైతులు నష్టపోతున్నారని ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శిని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయం చేయాలని వైఎస్ జగన్‌కు సీఎం చంద్రబాబు చురకలంటించారు. వైఎస్ జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నా జగన్ గుంటూరు వెళ్లారని గుర్తు చేశారు. ఈసీ ఆదేశాలను కూడా జగన్ పట్టించుకోలేదని చెప్పారు. కోడ్ ఉల్లంఘించి.. జగన్ మిర్చి యార్డుకు వెళ్లారని చెప్పారు. కోడ్ ఉన్నందున రావడానికి వీల్లేదని పోలీసులు సైతం ఆయనకు తెలిపారన్నారు. రావొద్దని ముందే చెప్పినా మిర్చి యార్డుకు వెళ్లి.. తనకు భద్రత కల్పించ లేదని వైఎస్ జగన్ అంటున్నారని వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికల సంఘం కంటే.. వైఎస్ జగన్ గొప్పవారు కాదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన

### పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై మోడీ ఆశ్చర్యం
### హిమాలయాలకు వెళుతున్నారా అంటూ...సెటైర్లు
### నవ్వులు పూయించిన మోడీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(సాక్ష్యం): దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వేషధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్చర్యపోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళుతున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రా ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలాంటిదేమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోదీ మాటలకు పవన్ కళ్యాణ్ వెనుక ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్.. రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోడీ పలకరించడం.. దానికి నవ్వుతూ పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చిన వీడియో వైరల్‌గా మారిపోయింది..అయితే, సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు ఆ వీడియోను షేర్ చేస్తూ.. అది పవన్ రేంజ్.. ప్రధాని మోడీ.. పవన్ కళ్యాణ్‌కు ఇచ్చే గౌరవం అంటూ కామెంట్లు పెడుతున్నారు.. ఇక, ప్రధాని-తన మధ్య జరిగిన చర్చను మీడియాకు వివరించారు పవన్ కళ్యాణ్.. కాషాయ దుస్తుల్లో వచ్చిన పవన్ కళ్యాణ్‌ను చూసి.. హిమాలయాలకు వెళ్తున్నారా? అని ప్రశ్నించారట ప్రధాని మోడీ.. దానికి ఇంకా సమయం ఉందంటూ సమాధానం ఇచ్చారట పవన్..

## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం

### ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు ఆదేశం
### టిబి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్

విజయవాడ,ఫిబ్రవరి20(సాక్ష్యం):
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున చర్యలు తీసుకున్నారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి. ఇదిలావుంటే జిల్లాలో క్షయను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కలిసికట్టుగా అడుగేయాల్సిన అవసరముందని.. ఈ దిశగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఈపీ కింద చేపడుతున్న టీబీ నియంత్రణ కార్యక్రమాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, ఉచిత మందుల పంపిణీ, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో టీబీ నిర్మూలన కూడా ప్రధానమైందని, ముఖ్యంగా వల్నరబుల్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 2018లో ఏర్పడిన జిల్లాస్థాయి టీబీ ఫోరం కమిటీ ఏడాదికి రెండుసార్లు సమావేశ మవుతోందని.. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 టీబీ యూనిట్ల ద్వారా ఎన్‌టీఈపీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయను తొలిదశలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందని, ఈ నేపథ్యంలో స్క్రీనింగ్‌కు చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ ఛాంపియన్ల సహకారంతోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోగికి చికిత్స సమయంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతినెలా రూ. వెయ్యి డీబీటీ ద్వారా అందించడం జరుగుతోందని.. ఇలాంటి ప్రభుత్వ మద్దతుతో పాటు మిగిలిన వారుకూడా నిక్షయ్ మిత్రలుగా ముందుకొచ్చి రోగులకు పోషకాహార బాస్కెట్లు అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయన్నారు. ప్రైవేటు ప్రాక్టీషనర్లు, ల్యాబ్స్, కెమిస్ట్లు తదితరులు టీబీ కేసులపై ప్రభుత్వానికి సమాచారమిచ్చేలా పటిష్ట పర్యవేక్షణ అవసరమన్నారు. నియంత్రణలో వినూత్న చర్యలు చేపట్టే దిశగా స్థానిక సంస్థలను ప్రోత్సహించేందుకు టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమాన్ని కూడా అమలుచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుణదలకు చెందిన ఓ టీబీ ఛాంపియన్ వ్యాధిని జయించిన ఉదంతాన్ని వివరించారు.

## ఢిల్లీలో కొత్త శకం మొదలు కానుంది

### ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(సాక్ష్యం): ఢిల్లీలో కొత్త శకం మొదలు కానుందని, అద్భుతమైన అభివృద్ధి జరగబోతోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీలో కొత్త మార్పును చూడబోతున్నాం అని, ఇక నుంచి ఢిల్లీ మరోలా ఉంటుందన్నారు. ఢిల్లీకి మహిళా ముఖ్యమంత్రి ఉండడం తనకు చాలా ఆనందంగా ఉందని చంద్రబాబు తెలిపారు. గురువారం ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారానికి ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 'ఢిల్లీలో కొత్త మార్పును చూడబోతున్నాం. ఇక నుంచి ఢిల్లీ మరోలా ఉంటుంది. ఢిల్లీకి మహిళా ముఖ్యమంత్రి ఉండడం ఆనందంగా ఉంది. ఇక ఢిల్లీలో కొత్త శకం మొదలు కానుంది. అద్భుతమైన అభివృద్ధి జరగబోతోంది' అని అన్నారు.

## పోలవరానికి సత్వర సాయం అందించండి

### కేంద్రమంత్రి పాటిల్‌ను కోరిన చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి20(సాక్ష్యం): పోలవరం ఎడమ, కుడి కాలువల నిర్మాణానికి చేసిన ఖర్చును రీయింబర్స్ చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సీఎం



చంద్రబాబు కోరారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఏపీకి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సీఆర్ పాటిల్‌తో ఫలవంతమైన సమావేశం జరిగిందని అన్నారు. పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల వరద నీరు గోదావరిలోని పోలవరం నుంచి బనకచర్లకు పంపేందుకు లింక్ కెనాల్ ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఏపీ కరువు రహితంగా మారడంతో పాటు 80 లక్షల మందికి తాగునీరు అందిస్తుందని వివరించారు. 3 లక్షల హెక్టార్ల నూతన ఆయకట్టు ఏర్పాడుతుందని అన్నారు. 9.14 లక్షల హెక్టార్లకు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 20 టీఎంసీలు నీరు పరిశ్రమలకు అందించగలుగుతామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తొలి మ్యాచ్‌లో భారత్ విజయం

## బంగ్లాదేశ్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం

## సెంచరీతో చెలరేగిన శుభ్‌మన్ గిల్



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీం ఇండియా తన ప్రయాణాన్ని విజయంతో ప్రారంభించింది. దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో, టీం ఇండియా తొలి మ్యాచ్‌లోనే బంగ్లాదేశ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి ఖాతా తెరిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలోని క్లిష్టమైన పిచ్‌పై 229 పరుగుల లక్ష్యాన్ని చేరుకోవడంలో టీమ్ ఇండియా చాలా కష్టపడింది. ఒకానొక సమయంలో భారత్ ఓడిపోయేలా అనిపించింది. కానీ, శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన సెంచరీతో మ్యాచ్‌ను విజయంవైపు నడిపించాడు. టీమ్ ఇండియాకు విజయం అందించేంత వరకు క్రీజులోనే ఉండిపోయాడు. గిల్ కంటే ముందు స్టార్ పేసర్ మహ్మద్ షమీ 5 వికెట్లు తీసి బంగ్లాదేశ్ ఆశలను దెబ్బతీసి టీం ఇండియా విజయానికి పునాది వేశాడు ప్రారంభంలోనే ఇబ్బందులను ఎదుర్కోవడం ప్రారంభించింది. కానీ, కెప్టెన్ రోహిత్ శర్మ దాడి చేయడం ప్రారంభించిన తర్వాత, బంగ్లాదేశ్ వెనుకబడినట్లు అనిపించింది. రోహిత్ మరోసారి వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టుకు బలమైన ఆరంభాన్ని ఇచ్చాడు. కానీ, ఈసారి తన ఇన్నింగ్స్‌ను హాఫ్ సెంచరీ దిశగా మార్చలేకపోయాడు. టీమ్ ఇండియాకు 69 పరుగుల ఆరంభం ఇచ్చిన తర్వాత, రోహిత్ పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. ఇక్కడి నుంచి పరుగుల వేగం తగ్గింది. టీం ఇండియా దాదాపు 8 ఓవర్ల పాటు బౌండరీలు కొట్టలేదు. ఈ సమయంలో, శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లడం కనిపించింది. కానీ, కోహ్లీ స్పిన్నర్లను ఎదుర్కొంటూ నిరంతరం ఇబ్బంది పడుతున్నట్లు కనిపించాడు. మరోసారి లెగ్ స్పిన్నర్ చేతిలో తన వికెట్‌ను కోల్పోయాడు. అలాంటి సమయంలో, గిల్ ఓ ఎండ్‌ను పట్టుకుని ఉండిపోయాడు. కానీ, అవతలి వైపు నుంచి సరైన సహకారం అందలేదు. శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్ కూడా త్వరలోనే పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. ఆ తర్వాత కేఎల్ రాహుల్ 41 పరుగులతో అండగా నిలిచాడు. దీంతో గిల్ టీమిండియాను విజయంవైపు నడిపించాడు. అంతకుముందు ఐసీసీ



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తొలి అడుగు బాగానే వేసింది. గురువారం బంగ్లాతో జరిగిన తొలి లీగ్ మ్యాచ్ లో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా.. 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌట్ అయింది. తౌహిద్ హృదయ్ (118 బంతుల్లో 100, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) అద్భుతమైన సెంచరీతో సత్తా చాటాడు. భాతర బౌలర్లలో వెటరన్ పేసర్ మహ్మద్ షమీ (5/53) సత్తా చాటాడు. ఐసీసీ టోర్నీల్లో తన ప్రత్యేకతను చాటుకుని, తనెంత విలువైన ఆటగాడో మరోసారి చాటుకున్నాడు. ఇంగ్లాండ్ తో ఆడిన చివరి వన్డేతో పోలిస్తే ఈ మ్యాచ్ లో భారత్ రెండు మార్పులు చేసింది. అర్షదీప్ స్థానంలో షమీని, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్థానంలో కుల్దీప్ యాదవ్ ను జట్టులోకి తీసుకుంది. ఆరంభంలో ప్రత్యర్థిని భారత బౌలర్లు ఓ ఆటాడుకున్నారు. ఒక దశలో 35-5తో పీకల్లోతూ కష్టాల్లో నిలిచిన జట్టును తౌహిద్ ఆదుకున్నాడు. మిగతా బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో బంగ్ఆల భారీ స్కోరు చేయలేక పోయింది. 2017 తర్వాత జరుగుతున్న ఈ ఐసీసీ మెగా టోర్నీలో భారత్ విజయం సాధించాలని పట్టుదలగా ఉంది. ఈ టోర్నీలో మొత్తం 3 లీగ్ మ్యాచ్ లు ఆడుతుండగా, ఈనెల 23న చిరకాల ప్రత్యర్థి పాక్ తో, వచ్చేనెల 2న న్యూజిలాండ్ తో తలపడుతుంది హైబ్రీడ్ మోడల్లో జరుగుతున్న ఈ టోర్నీలో భారత్ మ్యాచ్ లన్నీ దుబాయ్ వేదికగానే జరుగుతాయి.టాస్ గెలిచి బ్యాటింగ్ ఆరంభించిన బంగ్లాకు శుభారంభం దక్కలేదు. షమీ, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్ రెచ్చిపోవడంతో ఒక దశలో 35-5తో దిక్కుతోచని స్థితిలో పడింది. తొమ్మిదో ఓవర్లో వరుస బంతుల్లో తంజిద్ హసన్ (25), ముష్ఫికుర్ రహీమ్ (0)లను ఔటో చేసి హ్యాట్రిక్ ముందు అక్షర్ నిలిచాడు. తర్వాత బంతిని జాకీర్ అలీ (114 బంతుల్లో 68, 4 ఫోర్లు) స్లిప్పులోకి ఆడగా, కెప్టెన్ రోహిత్ శర్మ ఈజీ క్యాచ్ ను మిస్ చేశాడు. దీంతో అక్షర్ కు హ్యాట్రిక్ అవకాశం మిస్సయ్యింది. క్యాచ్ డ్రాప్ అవడంతో రోహిత్ చాలా ఫీలై, తన కుడిచేతితో మైదానాన్ని బాధతో బాదాడు. దొరికిన లైఫ్ ను యూజ్ చేసుకున్న జాకీర్.. తౌహిద్ తో భారీ భాగస్వామ్యాన్ని నిర్మించాడు. తొలుత టైం తీసుకుని నెమ్మదిగా ఆడిన ఈ జంట.. ఆ తర్వాత బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును పెంచింది. ఫిఫ్టీ చేసుకున్న తర్వాత భారీ షాట్ కు యత్నించి జాకీర్ ఔటయ్యాడు. దీంతో ఆరో వికెట్ కు నమోదైన 154 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. జాకీర్ వెనుదిరిగినా ఏమాత్రం తడబడని తౌహిద్.. లోయర్ ఆర్డర్ బ్యాటర్లతో కలిసి ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించాడు. ఎక్కువగా తను స్ట్రైక్ తీసుకుంటూ పరుగులు జోడిస్తూ వెళ్లాడు. దీంతో 114 బంతుల్లో కెరీర్లో తొలి అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కాసేపటికే చివరి వికెట్ గా పెవిలియన్ కు చేరడంతో బంగ్లా ఇన్నింగ్స్ కు తెర పడింది. చివర్లో 18 పరుగులతో రిషాద్ హుస్సేన్ చిన్న క్యామియో ఆడాడు. భారత బౌలర్లలో హర్షిత్ కు మూడు, అక్షర్ కు రెండు వికెట్లు దక్కాయి. జాకీర్ వికెట్ తీసిన షమీ వన్డేల్లో 200 వికెట్ల మైలురాయిని అధిగమించాడు.

## అక్షర్ హ్యాట్రిక్ ఛాన్స్‌ను నేలపాలు చేసిన రోహిత్

దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో ఆసక్తికరమైన ఘటన జరిగింది. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ హ్యాట్రిక్ వికెట్ ఛాన్స్ కోల్పోయాడు. సునాయాసమైన క్యాచ్‌ను రోహిత్ విడిచిపెట్టడంతో హ్యాట్రిక్ ఛాన్స్ మిస్ అయిపోయింది. క్యాచ్ నేలపాలు చేసిన కెప్టెన్ రోహిత్ శర్మ నేలపై బలంగా కొడుతూ తన ఆగ్రహాన్ని చూపించాడు. ఫస్ట్ స్లిప్‌లో ఉన్న రోహిత్ ఈజీ క్యాచ్‌ను వదిలేశారు. తర్వాత నిరాశతో మూడు లేదా నాలుగు సార్లు నేలను కొడుతూ కనిపించాడు. ముఖ్యంగా ఈ క్యాచ్‌ను పట్టి ఉంటే ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయుడిగా అక్షర్ పటేల్ నిలిచేవాడు. కానీ రోహిత్ ఆ ఛాన్స్ మిస్ చేశాడు. తొమ్మిదవ ఓవర్‌లో అక్షర్ వరుస బంతుల్లో తంజిద్ హసన్, ముష్ఫికర్ రహీమ్‌ను అవుట్ చేశాడు. ఆ తర్‌వాత వచ్చిన జాకిర్ అలీని అవుట్ చేసేందుకు అక్షర్ ఫ్లైట్ డెలివరీ వేశాడు. అనుకున్నట్టుగానే ఆ బాల్ అలీ బ్యాట్ అవుట్‌సైడ్ ఎడ్జ్ తాకి నేరుగా రోహిత్ శర్మ చేతుల్లోకి వెళ్లింది. కానీ ఆ క్యాచ్ పట్టడంతో రోహిత్ విఫలమయ్యాడు. భారత కెప్టెన్ రోహిత్ తీవ్ర నిరాశతో తన చేతిని నేలపై బలంగా కొడుతూ బాధపడ్డాడు. తర్వాత అక్షర్ పటేల్‌కు క్షమాపణ చెప్పాడు. మరోవైపు ఈ మ్యాచ్‌లో కొందరు ఫీల్డింగ్ అదరగొడుతుంటే మరికొందరు క్యాచ్‌లు పట్టకపోవడంపై కూడా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్ బౌలర్ల ఆరంభం బాగుందని కానీ ఫీల్డర్ల తప్పులతో బంగ్లాదేశ్ స్కోరు వంద దాటిందని అంటున్నారు. పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ కీలకమైన ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్ ఆ జట్టును కష్టాల నుంచి బయటపడేశారు. ఇద్దరు చెరో అర్థ సెంచరీలు నమోదు చేసుకున్నారు. జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్‌తో ఆడించింది భారత్ ఫీల్డర్లేనని నెటిజన్లు విమర్శిస్తున్నారు. టీమిండియా ఫీల్డింగ్ చాలా సాధారణంగా ఉందని అంటున్నారు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో స్లిప్‌లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ ఒక క్యాచ్‌ను జారవిడిచాడు. తర్వాత హార్దిక్ పాండ్యా కూడా మిడ్-ఆఫ్‌లో ఒక క్యాచ్ డ్రాప్ చేశాడు. తద్వారా జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్‌కు లైఫ్ ఇచ్చి వారితో భారీ స్కోరు చేయించారని మండిపడుతున్నారు. కెఎల్ రాహుల్ స్టంపింగ్ చాలా ఆలస్యంగా చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. దీని కారణంగానే రవీంద్ర జడేజా బౌలింగ్‌లో జాకర్ అలీ లైఫ్‌లైన్ అందుకున్నాడు.





## అప్పటికీ ఇప్పటికీ ఆట గురించి తపిస్తూనే ఉన్నాను

అంతర్జాతీయ, భారత క్రికెట్‌లో విజయవంతమైన కెప్టెన్లు చాలా మంది ఉన్నారు. కానీ అందరికంటే సక్సెస్‌ఫుల్ కెప్టెన్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఎంఎస్ ధోనీ. ఆఖరి ఓవర్లలో ఫినిషింగ్ నాక్‌లు ఆడటమే కాదు, కెప్టెన్‌గా జట్టుకు విజయాలను అందించడంలోనూ ఈయన దిట్టే. తన కెప్టెన్సీలోనే టీమ్‌ఇండియా మూడు ఐసీసీ టైటిళ్లను గెలుచుకుంది. 2007లో టీ20 ప్రపంచకప్, 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని మిస్టర్ కూల్ సారథ్యంలోనే భారత్ ముద్దాడింది.ఆరేళ్ల క్రితం ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో చెన్నై తరపున ఆడుతున్నాడు. తాజాగా ఒక యాప్ లాంఛ్ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ తన కెరీర్, భవిష్యత్తు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆట నుంచి దూరమై ఆరేళ్లు గడిచినప్పటికీ, తాను ఇంకా ఆటను ఆస్వాదిస్తున్నానని తెలిపాడు. స్కూల్ రోజుల్లో ఎలాగైతే ఆటను ఎంజాయ్ చేశానో, ప్రస్తుతం కూడా అలాగే గేమ్‌ను ఆస్వాదిస్తున్నట్లు పేర్కొన్నాడు. "నా చిన్నప్పుడు మధ్యాహ్నం 4గంటలకు స్పోర్ట్స్ బ్రేక్ ఉండేది. అప్పుడు మేము క్రికెట్ ఆడటానికి వెళ్లేవాళ్లం. కానీ వాతావరణం అనుకూలించకపోతే ఫుట్ బాల్ ఆడేవాళ్లం. చిన్నప్పుడు ఆట కోసం ఎంత తపించేవాడినో, ఇప్పుడు కూడా అంతే ఇంటెన్సిటీ ఉంది. " అని ఎంఎస్ ధోనీ వ్యాఖ్యానించాడు. దేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు యంగ్ ప్లేయర్స్ ఫోకస్ సరిగ్గా ఉండాలని టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అభిప్రాయపడ్డారు. తమ ప్రాధాన్యత ఏదో గుర్తించాలని యంగ్ ప్లేయర్స్ కు సూచించాడు. "నేను క్రికెట్ పై పూర్తిగా ఫోకస్ పెట్టాను. నాకు మరేదీ ముఖ్యం కాదు. ఒక ఆటగాడిగా నాకు భారత జట్టు తరపున మంచి ప్రదర్శన ఇవ్వాలనే ఉండేది. ఎందుకంటే దేశం తరపున ఆడే అవకాశం అందరికీ రాదు. దేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు, ఎంతో ఒత్తిడి ఉంటుంది. ప్రతి మ్యాచ్ లోనూ నానుంచి బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నించాను." అని ధోనీ తెలిపాడు.

## శుభారంభం చేయలేకపోయిన పాకిస్థాన్

### ఇంకా సజీవంగానే పాకిస్థాన్‌కు సెమీస్ అవకాశాలు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య పాకిస్థాన్ శుభారంభం చేయలేకపోయింది. న్యూజిలాండ్‌తో బుధవారం కరాచీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన పాకిస్థాన్ 60 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 29 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్.. అనూహ్య పరాజయంతో తమ అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఈ ఘోర పరాజయం పాకిస్థాన్ సెమీస్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చింది. అయితే ఈ మ్యాచ్‌లో ఓడినా.. పాకిస్థాన్‌కు సెమీస్ అవకాశాలు సజీవంగానే ఉన్నాయి.గ్రూప్-ఏలో ఉన్న పాకిస్థాన్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో భారత్, బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 23(ఆదివారం)న భారత్‌తో దుబాయ్ వేదికగా హైఓల్టేజ్ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్‌తో చివరి లీగ్ మ్యాచ్‌లో తలపడనుంది. పాకిస్థాన్ సెమీస్ చేరాలంటే ఈ రెండు మ్యాచ్‌ల్లో విజయం



సాధించాలి. అంతేకాకుండా భారత్, బంగ్లాదేశ్ జట్లు రెండేసి మ్యాచ్‌లు ఓడిపోవాలి. అప్పుడే పాకిస్థాన్ 4 పాయింట్స్‌తో గ్రూప్-ఏ టాప్-2లో చోటు దక్కించుకుంటుంది. ఒకవేళ భారత్, న్యూజిలాండ్ ఒక్కో మ్యాచ్‌లో ఓడి నాలుగు పాయింట్స్ సాధిస్తే రన్‌రేట్ కీలకం అవుతోంది.మెరుగైన రన్‌రేట్ ఉన్న జట్లకు సెమీస్ బెర్త్ దక్కుతుంది. అయితే తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఓడిన పాకిస్థాన్ రన్‌రేట్ నెగటీవ్‌గా మారింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు సాధిస్తేనే పాకిస్థాన్ రన్‌రేట్ మెరుగవుతోంది. అలా కాకుండా ఒక్క మ్యాచ్ ఓడినా పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. భారత్‌తో జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలవడం కష్టమే. ఈ మ్యాచ్ ఇరు జట్లకు నాకౌట్‌గా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 330 పరుగులు చేసింది. విల్ యంగ్(113 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 107), టామ్ లాథమ్(104 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118 నాటౌట్) సెంచరీలతో రాణించారు. గ్లేన్ ఫిలిఫ్స్((39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/63), హ్యారీస్ రౌఫ్(2/80) రెండేసి వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం పాకిస్థాన్ 47.2 ఓవర్లలో 260 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. కుష్దిల్ షా(49 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 69 ), బాబర్ ఆజామ్(90 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 64) హాఫ్ సెంచరీలతో రాణించగా.. సల్మాన్ అఘా(28 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో విల్ రూర్కీ(3/47), మిచెల్ సాంట్నర్(3/66) మూడేసి వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ(2/25) రెండు వికెట్లు పడగొట్టాడు. నాథన్ స్మిత్, మైకేల్ బ్రేస్‌వెల్ తలో వికెట్ తీసారు. బాబర్ జిడ్డు బ్యాటింగ్ పాక్ విజయవకాశాలను దెబ్బతీసింది.

## గుండెపోటుతో సాత్విక్ సాయిరాజ్ తండ్రి హఠాన్మరణం

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహీత రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ తండ్రి రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్ గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన కాశీవిశ్వనాథ్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పీడీగా, ప్రధానోపాధ్యాయునిగా పని చేసి రిటైర్ అయ్యారు. ప్రస్తుతం అమలాపురం ఆఫీసర్స్ క్లబ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కన్వీనర్‌గా ఉన్నారు. కాశీ విశ్వనాథ్ భార్య రంగనాయకి కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. తన కలను తన కుమారుని ద్వారా సాకారే చేసుకున్నారు కాశీ విశ్వనాథ్. ఈ క్రమంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. అయినా సరే దృఢ నిశ్చయంతో సాత్విక్ సాయిరాజ్‌ను బ్యాడ్మింటన్ క్రీడవైపు విజయవంతంగా నడిపించారు. సాత్విక్ సాయిరాజ్‌లో తండ్రి పాత్ర అనిర్వచనీయం. కాశీవిశ్వనాథ్‌కు ఇద్దరు కుమారులు ఉండగా పెద్దకుమారుడు అమెరికాలో ఉంటున్నారు. రెండో



కుమారుడు సాత్విక్‌సాయిరాజ్ బ్యాడింటన్ క్రీడాకారుడు. తమ కుమారుడు అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ప్లేయర్ అయినప్పటికీ ఏమాత్రం గర్వం లేకుండా అందరితో సరదాగా గడిపే స్వభావం కాశీ విశ్వనాథ్‌ది. కోనసీమ ప్రాంతంలో ఎక్కడ ఎలాంటి క్రీడా పోటీలు నిర్వహించినా ఆయనే స్వచ్ఛందంగా పోటీల నిర్వహణలో కీలక భాగస్వామి అయ్యేవారు. ఆయన గురించి సహచర పీఈటీలు, క్రీడాభిమానులు చాలా గొప్పగా చెబుతారు. కాశీవిశ్వనాథ్ హఠాన్మరణంతో అమలాపురంలో తీవ్ర విషాదం నెలకొంది. సాత్విక్ సాయిరాజ్ ప్రస్తుతం పుల్లెల గోపీచంద్ అకాడమీలో ప్రాక్టీస్‌లో ఉన్నారు. తండ్రి హఠాన్మరణంతో హుటాహుటిన అమలాపురం వచ్చారని సన్నిహితులు తెలిపారు. సాత్విక్ సాయిరాజ్ తండ్రి మృతి వార్త తెలిసిన వెంటనే కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ గంటి హరీష్‌మాధూర్, పలు రంగాలకు చెందిన ప్రముఖులు తమ సంతాపాన్ని తెలిపారు.



## చరిత్ర సృష్టించిన మహమ్మద్ షమీ..

### జహీర్ ఖాన్ రికార్డ్ బద్దలు!

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ పరిమిత ఓవర్ల టోర్నీల్లో అత్యధిక వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంతేకాకుండా వన్డేల్లో అత్యంత వేగంగా 200 వికెట్ల మైలురాయి అందుకున్న రెండో బౌలర్‌గా నిలిచాడు. బంతులపరంగా ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో దుబాయ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్‌లో జాకెర్ అలీని క్యాచ్ ఔట్ చేయడం ద్వారా మహమ్మద్ షమీ 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. 104 వన్డేల్లో మహమ్మద్ షమీ 200 వికెట్లను తీయగా.. మిచెల్ స్టార్క్ 102 మ్యాచ్‌ల్లో ఈ ఫీట్ సాధించి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ట్రెంట్ బౌల్ట్(107 మ్యాచ్‌లు), బ్రెట్‌లీ(112), అలన్ డోనాల్డ్(117) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. బంతుల పరంగా మాత్రం మహమ్మద్ షమీనే అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించాడు.అతను 5126 బంతులు వేసి 200 వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్ 5240 బాల్స్‌లో ఈ ఫీట్ సాధించాడు. సక్లెయిన్ ముష్తాక్(5451), బ్రెట్ లీ(5640), ట్రెంట్ బౌల్ట్(5783), వకార్ యూనిస్(5883) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఐసీసీ వైట్‌బాల్ టోర్నీల్లో మహమ్మద్ షమీ 72 వికెట్లతో టాప్ ఇండియన్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను జహీర్ ఖాన్ రికార్డ్‌ను అధిగమించాడు. 18 వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసిన షమీ.. 14 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న షమీ 3 వికెట్లు తీసి మొత్తం 33 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. జహీర్ ఖాన్ 44 ఐసీసీ టోర్నీ మ్యాచ్‌ల్లో 71 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్ బుమ్రా(68 వికెట్లు), రవీంద్ర జడేజా(65), రవిచంద్రన్ అశ్విన్(59) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

# సాక్ష్యం

CINEMA




## కథ మీద ఇష్టం, నమ్మకంతో రెమ్యునరేషన్ తీసుకోకుండా చేసిన సినిమా 'బాపు'

### తప్పకుండా ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అవుతుంది: వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ

**వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్ లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

**బాపు జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది ?**
–డైరెక్టర్ దయ రెండేళ్ళ క్రితం కథ చెప్పారు. పాయింట్ చాలా కొత్తగా వుంది. క్యారెక్టర్ కూడా డిఫరెంట్ గా వుంది. ఒరిజినల్ గా కనిపించే అవకాశం ఇచ్చే స్క్రిప్ట్. అయితే దీనికి బడ్జెట్ లేదు. ఎలా చేద్దామని అనే చర్చ జరుగుతున్నపుడు..నాకు రెమ్యునరేషన్ వద్దు. లాభాలు వస్తే కొంత మనీ ఇమ్మని చెప్పి అలా స్టార్ట్ చేశాం. తర్వాత అందరూ తగ్గించి చేయడం, లొకేషన్ లో కార్వాన్ లేకుండా అదే ఊర్లో ఉంటూ అక్కడే సర్దుకుపోవడంతో ఇది చేయగలిగాం. కథపై ఇష్టం నమ్మకంతోనే ఇది సాధ్యపడింది.

**కథలో నచ్చిన ఎలిమెంట్ ఏమిటి ?**
–చాలా యూనిక్ కాన్సెప్ట్. రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. అలా నా క్యారెక్టర్ సూసైడ్ కి ట్రై చేసినప్పుడు ఏమౌతుందనేది సినిమాలో చూడాలి.

**ఆమని గారి క్యారెక్టర్ గురించి ?**
–ఆమని గారు చాలా నేచురల్ యాక్టర్. చాలా మంచి సినిమాలు చేసిన మంచి ఆర్టిస్ట్. ఆమెతో కలసి వర్క్ చేయడం మంచి ఎక్స్ పీరియన్స్. ఇందులో ఆమని గారి క్యారెక్టర్ స్ట్రాంగ్ గా వుంటుంది.

**ఫైనల్ కాపీ చుసినప్పుడు ఏమనిపించింది ?**
సినిమా చాలా బావుంది. ఇప్పుడు చిన్న సినిమాలకి ఓటీటీ అవ్వడం లేదు. మా అదృష్టం .. ఈ సినిమాని హాట్ స్టార్ వాళ్ళు తీసుకున్నారు. థియేటర్ ఆడియన్స్ ఖచ్చితంగా కనెక్ట్ అవుతారు.

**బలగం సుధాకర్ రెడ్డి గారి క్యారెక్టర్ గురించి ?**
–ఆయనదే టైటిల్ రోల్. కథలో ఆయనే మెయిన్. ఆ క్యారెక్టర్ తో ఆడియన్స్ చాలా కనెక్ట్ అవుతారు.

**ఈ సినిమాకి అవార్డులు ఆశిస్తున్నారా ?**
–అవార్డులు గురించి ఆలోచన లేదు. మంచి సినిమా చేయాలనేది మా ప్రయత్నం. అవార్డ్స్ వస్తే హ్యాపీ.

**సినిమాకి ఇండస్ట్రీ నుంచి ఎలాంటి సపోర్ట్ వుంది ?**
–ఈ సినిమాకి ఇండస్ట్రీలో వున్నవారంతా హెల్ప్ చేశారు. రానా గారు ఫస్ట్ లుక్ రిలీజ్. ట్రైలర్ లాంచ్ కి అప్పటికప్పుడు పిలిచినా వచ్చారు. ఆయన ఇలాంటి చిన్న సినిమాలకి చాలా సపోర్ట్ ఇస్తారు. రస్మిక టీజర్ రిలీజ్ చేసింది. మొన్న ఈవెంట్ కి అందరూ పిలవగానే వచ్చారు. అందరి సహకరంతో ఈ సినిమా జనాల్లోకి వెళ్ళగలుగుతుంది.

**బాపు మ్యూజిక్ గురించి ?**
ఈ సినిమాకి సాంగ్స్ చాలా హెల్ప్ అయ్యాయి. రెండు పాటలు బాగా పాపులర్ అయ్యాయి. చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**డైరెక్టర్ దయ గరించి ?**
–దయ చాలా మొండి డైరెక్టర్. విన్నట్లు నటిస్తాడు కానీ వినడు. ఆయనకి అనిపించింది చేస్తాడు.(నవ్వుతూ) తనలో చాలా క్లారిటీ వుంది. డైరెక్షన్ మీద పట్టుంది. చాలా నాలెడ్జ్ వున్న పర్శన్.

**బాపు సినిమాకి వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ?**
–ఇప్పటివరకూ సినిమా చూసి ప్రతిఒక్కరూ చాలా బావుందని ఫోన్ లు చేస్తున్నారు. జనరల్ ఆడియన్స్ చాలా బాగా కనెక్ట్ అవుతున్నారు. డైరెక్టర్ చంద్రశేఖర్ యేలేటి గారికి సినిమా చూపించాను. ఆయనకి చాలా నచ్చింది.


**ఈ సినిమాని చాలా మంది బలగంతో పోల్చుతున్నారు ?**
–అది మంచిదే కదా. అందులోనూ బలగం సుధాకర్ గారు వుండటంతో ఆ పోలిక మరింతగా వస్తోంది. అయితే బలగం సినిమాకి దీనికి ఏ మాత్రం పోలిక లేదు. ఆ కథ వేరు.. ఈ కథ వేరు.

**మీకు డ్రీమ్ రోల్ ఉందా ?**
–సూపర్ డీలక్స్ లో విజయ్ సేతుపతి చేసిన క్యారెక్టర్ చాలా ఇష్టం. ఆలాంటి క్యారెక్టర్స్ వస్తే చేయాలని వుంది.

**మీ సినిమాల ఎంపిక ఎలా వుంటుంది**
–కథ బావుండాలి. అందులో నా పాత్ర బావుండాలి. ప్రతి సినిమాతో ఎదో కొత్తదనం వుండాలి. అలాంటి కొత్త ప్రయత్నంతో చేసిన సినిమా బాపు.

**మీకు ఫేవరేట్ జానర్ ?**
ఎమోషనల్ క్యారెక్టర్స్ చాలా ఇష్టం. ఎమోషనల్ గా డెప్త్ వున్న సినిమాలు చేయడానికి ఇష్టపడతాను.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి ?**
–చిరంజీవి గారి విశ్వంభరలో ఓ క్యారెక్టర్ చేశాను. తరుణ్ భాస్కర్ తో ఓ సినిమా చేస్తున్నాను. అలాగే రాజ్ తరుణ్ తో ఓ సినిమా. సిద్దు జొన్నల గడ్డ జాక్ లో ఓ క్యారెక్టర్ చేశాను.



## మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు..




## 'ఓదెల 2' టీజర్ కాశీ మహా కుంభమేళాలో ఫిబ్రవరి 22న లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2', ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై నిర్మాత డి మధు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యూరియాసిటీని పెంచాయి.

ఓదెల2 మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్ తో వచ్చారు. ఈ సినిమా టీజర్ ఫిబ్రవరి 22న కాశీ మహా కుంభమేళాలో లాంచ్ చేయనున్నారు. కాశీ మహా కుంభమేళాలో లాంచ్ కానున్న మొట్టమొదటి టీజర్ 'ఓదెల 2' కావడం విశేషం. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కుంభమేళా బ్యాక్ డ్రాప్ లో నాగసాధు గా కనిపించిన తమన్నా లుక్ డివైన్ వైబ్ తో పవర్ ఫుల్ గా వుంది.

ఈ చిత్రం కోసం ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్ ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు.

ఓదెల2 భారీ బడ్జెట్, హై క్యాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఇవ్వబోతోంది.

ఎంగేజింగ్ కథనాలతో థ్రిల్లింగ్ యాక్షన్‌ను బ్లెండ్ చేయడంలో పాపులరైన సంపత్ నంది ఈ చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు. ఒదెల 2కి కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రముఖ డీవోపీ సౌందర్‌రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు. ఆర్ట్ డైరెక్షన్ రాజీవ్ నాయర్. డైనమిక్ టెక్నికల్ టీమ్‌తో ఓదెల 2 ఒక మరపురాని సినీ ప్రయాణంగా రూపొందుతోంది.



## 'రా రాజా' రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేసిన ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్

శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ ట్రైలర్‌ను తమ్మారెడ్డి భరద్వాజ్ వీక్షించి అభినందించారు. అనంతరం రిలీజ్ డేట్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు.

తమ్మారెడ్డి భ ర ద్వాజ్ మాట్లాడుతూ.. 'రా రాజా మూవీ టైటిల్‌ను గమనిస్తే ఏదో ప్రేమ కథలా అనిపిస్తుంది. కానీ ఈ చిత్రంలో ఓ మొహం కూడా కనిపించదు. అసలు మొహాలు చూపించకుండా సినిమా తీసి దర్శకుడు శివ ప్రసాద్ ధైర్యం చేశాడు. డ్యూయెల్ అని స్పీల్ బర్గ్ తీసిన చిత్రంలోనూ మొహం కనిపించదు. అలానే ఈ చిత్రంలోనూ మొహాలు కనిపించవని అంటున్నారు. ఇది చాలా పెద్ద ప్రయోగం. ఇది కనుక సక్సెస్ అయితే ఇండస్ట్రీ మొత్తం మారిపోతుంది. అసలు హీరోలు, స్టార్లతో పని లేకుండా అద్భుతమైన చిత్రాలు, ప్రయోగాలు చేయొచ్చని అంతా ముందుకు వస్తారు. హీరో హీరోయిన్ల కోసం సినిమాలకు వస్తుంటారు. కానీ ఇందులో మొహాలు కూడా కనిపించవు. కథే ముందుకు వెళ్తుంటుంది. ఇది అద్భుతమైన ఐడియా. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. శేఖర్ చంద్ర మ్యూజిక్ బాగుంది. మార్చి 7న ఈ చిత్రం రాబోతోంది. ఈ మూవీని అందరూ చూసి సపోర్ట్ చేయండ'ని అన్నారు.

దర్శకుడు శివ ప్రసాద్ మాట్లాడుతూ.. 'మా ట్రైలర్‌ను చూసి, రిలీజ్ డేట్ పోస్టర్‌ను రిలీజ్ చేసి, అభినందించిన తమ్మారెడ్డి భరద్వాజ్ గారికి థాంక్స్. మా చిత్రంలో ఆర్టిసుల మొహాలు కనిపించవు. కథ, కథనమే ముఖ్యం అని మేం ఈ మూవీని తీశాం. ఇది ఒక ప్రయోగం. మా ప్రయోగాన్ని అందరూ ఆదరిస్తారని, అందరికీ న చ్చుతుంద ని ఆ శిస్తున్నాను' అని అన్నారు.




## శివంగి' స్టన్నింగ్ ఫస్ట్ లుక్ - మార్చి 7న సినిమా గ్రాండ్ గా విడుదల

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ రోజు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ని బ్లాక్ బస్టర్ డెరైక్టర్ అనిల్ రావిపూడి లాంఛ్ చేశారు. ఈ సినిమా ఎంత పవర్ ఫుల్, సెన్సేషనల్ కథతో వుండబోతోందో ఫస్ట్ లుక్ చూస్తే అర్ధమౌతోంది. నల్లలుంగీ, చొక్కాతో కాళ్ళపై కళ్ళు వేసుకొని సోఫాలో డైనమిక్ గా కూర్చున్న ఆనంది లుక్ స్టన్నింగ్ వుంది. విమెన్ సెంట్రిక్ సినిమాలలో శివంగి గ్రౌండ్ బ్రేకింగ్ కథ స్క్రీన్ ప్లే తో వుండబోతోంది. ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి A.H కాషిఫ్ – ఎబినేజర్ పాల్ మ్యూజిక్ అందిస్తున్నారు. భరణి కె ధరన్ డీవోపీ గా వర్క్ చేస్తున్నారు. రఘు కులకర్ణి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా పోస్ట్–ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. మార్చి 7న ఈ సినిమాని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలియజేశారు.



## 'సతీ లీలావతి' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి

వైవిధ్యమైన పాత్రలతో కథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'సతీ లీలావతి'. ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి



పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. రీసెంట్‌గానే ఈ మూవీకి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రస్తుతం టీం చకచకా షూటింగ్‌ను ఫినిష్ చేస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న సతీ లీలావతి ఫస్ట్ షెడ్యూల్‌ను సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేశారు. హైదరాబాద్‌లోనే జరిగిన ఈ షెడ్యూల్‌లో హీరో హీరోయిన్ల మీద కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక నిర్విరామంగా షూటింగ్ చేసి సమ్మర్ కానుకగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని మేకర్లు ప్లాన్ చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ మూవీకి సంగీత దర్శకుడిగా మిక్కీ జే మేయర్, కెమెరామెన్‌గా బినేంద్ర మీనన్, ఎడిటర్‌గా సతీష్ సూర్య పని చేస్తున్నారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756